రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## బాధిత మహిళలు మౌనం వీడి పోలీసులకు ఫిర్యాదు చేయాలి



పాల్గొన్న సైబరాబాదు ఉమెన్, చిల్డ్రన్స్ సేఫ్టీవింగ్ అధికారులు

**మేడ్చల్, నవంబర్ 22, ప్రభాతవార్త :** ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని ఘన్‌పూర్‌లో గల మెడిసిటి ఇన్సిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో మహిళల భద్రతపై సైబరాబాదు ఉమెన్, చిల్డ్రన్స్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సైబరాబాదు ఉమెన్ చిల్డ్రన్స్ సేఫ్టీ వింగ్ అసిస్టెంట్ కమిషనర్ టి. కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అత్యాచారం, వేధింపులు, స్టాకింగ్, సైబర్ హింస వంటి ఘటనలు ఎదురైతే మహిళలు ఏ పరిస్థితిలోనూ మౌనంగా భరించ కూడదని, వెంటనే కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. షీ టీమ్ ప్రత్యేకంగా మహిళల రక్షణ కోసం పనిచేస్తుందని, ఎప్పుడు, ఎక్కడైనా ప్రమాదం అనిపించినా వెంటనే తమ అధికారులను సంప్రదించాలని స్పష్టం చేశారు. మహిళలు భయపడకుండా ముందుకు రావాలని, మౌనం నేరస్తులకు ప్రోత్సాహం ఇస్తుందని స్పష్టంగా పేర్కొన్నారు. అనంతరం షీ టీమ్ ఎలా పనిచేస్తుంది, ఫిర్యాదులు అందిన వెంటనే తీసుకునే చర్యలు, దర్యాప్తు విధానాలపై ఇన్‌స్పెక్టర్ వై. హనుమాన్ గౌడ్ వివరించగా, ఈవ్‌టీజింగ్, పిల్లల హింస, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాల నియంత్రణపై విద్యార్థినులకు సబ్ ఇన్‌స్పెక్టర్ యస్. అనిత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెడిసిటి ఇన్సిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రిన్సిపల్ డా. దేవేంద్ర సింగ్ నేగి, వైస్ ప్రిన్సిపాల్, డా. శైలేంద్ర, విద్యార్థినులు, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి స్టేషన్‌పైన ఫోకస్ పెడతా

### స్థానిక సమస్యలు తెలుసుకుంటా
### అనుగుణంగా పోలీసు వ్యవస్థను మరింత పటిష్టం చేస్తా
### నేర నియంత్రణ ప్రధాన లక్ష్యం
### నూతన ఎస్పి స్నేహ మెహ్రా

**వికారాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా ఎస్పీగా స్నేహ మెహ్రా శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్‌పి నారాయణరెడ్డి బదిలీపై వెళ్ళడంతో ఆయన స్థానంలో హైదరాబాద్ సౌత్ జోన్ డిసిపిగా విధులు నిర్వహించిన స్నేహ మెహ్రా వికారాబాద్ ఎప్పిగా బాధ్యతల ు స్వీకరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఆమెకు సీనియర్ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ, జిల్లాలోని శాంతి భద్రతల పరిస్థితుల ు, గత చరిత్ర ను క్షుణ్ణంగా పరిశీలిస్తామని, అందుకు అ నుగుణంగానే పోలీసు విధానాలలో అవసరమైన మార్పులు తీసుకురానున్నట్లు తెలిపారు. నేర నియంత్రణ తన ప్రధాన లక్ష్యమని, జిల్లాలో నేరాల సంఖ్య ను గణనీయంగా తగ్గించడానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థానిక సమస్యల ు తెలుసుకుని, వాటి నివారణకు తగిన చర్యలు తీసుకుంటామని, తద్వారా ప్రజలు మరింత ప్రశాంతంగా, భద్రతగా ఉండే వాతావరణాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు, ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాల గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, చిన్న పిల్లల భద్రతకు, రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని ఆమె పేర్కొన్నారు. సిబ్బంది సంక్షేమానికి తగు చర్యలు తీసుకుంటూ, జిల్లా పోలీసు వ్యవస్థ ను మరింత పటిష్టం చేస్తానని ఎస్‌పి వెల్లడించారు.



బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడుతున్న ఎస్‌పి స్నేహ మెహ్రా



రిజర్వేషన్లకు అనుగుణంగా లాటరీ పద్ధతిలో సీట్లు కేటాయిస్తున్న అధికారులు

# రిజర్వేషన్లపై తర్జనభర్జనలు

### బిసి-25, ఎస్‌సి-15, ఎస్‌టి-10 శాతం
### లాటరీ పద్ధతిన మహిళా సీట్లు కేటాయింపు
### జనాభా ప్రాతిపదికన కేటాయించాలని డిమాండ్
### మరోసారి అన్యాయం: బిసిల రగడ

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** యాభై శాతానికి మించకుండా స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కేటాయించాని కోర్టు ఆదేశాల మేరకు అధికారులు కసరత్తులు చేస్తున్నారు. జిల్లాలో ఉన్న 594 గ్రామపంచాయతీలకు రిజర్వేషన్లు చేస్తున్నారు. రాత్రి 8 గంటల వరకు మూడు గ్రామపంచాయతీల రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు సమాచారం. మహిళా రిజర్వేషన్లపై కూడా లాటరీ ద్వారా ప్రక్రియ నిర్వహించారు. 50 శాతం రిజర్వేషన్లలో 25 శాతం బీసీలకు, 15 శాతం ఎస్సీ, 10 శాతం ఎస్టీలకు కేటాయించనున్నారు. మిగిలిన 50 శాతంలో జనరల్ స్థానాలుగా నిర్ణయించనున్నారు. అయితే, ఇప్పటి వరకు బయటపడిన రిజర్వేషన్లలో మళ్లీ బీసీలకు అన్యాయం జరుగుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. వికారాబాద్ మండలంలో ఉన్న 20 గ్రామపంచాయతీలలో 5 ఎస్సీలకు, ఒకటి ఎస్టీకి, 4 బీసీలకు కేటాయించి మిగిలిన వాటిని జనరల్‌కు కేటాయించారు. కోటపల్లి, బంట్వారం మండలాల్లో కూడా బీసీలకు 20 శాతం వరకే రిజర్వేషన్లు ఇచ్చారంటూ ఆందోళన వ్యక్తమవుతోంది. రేపటి వరకు రిజర్వేషన్ల పంచాయతీల జాబితా వెలువరిస్తామని అధికారులు చెబుతున్నారు. కోర్టు ఆదేశాల మేరకు రిజర్వేషన్లను 50 శాతం మించకుండా చేయాలని చేస్తున్న కసరత్తులు కూడా లోపభూయిష్టంగా ఉన్నాయని ఆరోపిస్తున్నారు. బీసీలకు సీట్లను కుదిస్తున్నారని మండిపడుతున్నారు. వాస్తవానికి రాష్ట్రాన్ని యూనిట్‌గా కాకుండా మండలాలను యూనిట్‌గా తీసుకుని రిజర్వేషన్లు అమలు చేస్తే బీసీలకు న్యాయం జరుగుతుందని అంటున్నారు. చాలా మండలాల్లో బీసీల జనాభా ఎక్కువగా ఉన్నందున అక్కడ 35 శాతం వరకు రిజర్వుషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఏదేమైనా ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు సరిగ్గా లేదని బీసీ కమిషన్ మాజీ సభ్యుడు నూలి శుభప్రదపటేల్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నేత కందుకూరు రాజ్‌కుమార్ వ్యాఖ్యానించారు. బీసీలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునేది లేదని శుభప్రద్ హెచ్చరించారు.

### 594 గ్రామ పంచాయతీలకు లాటరీ పద్ధతిలో సీట్లు కేటాయింపు

**వికారాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త :** జిల్లాలోని 594 గ్రామపంచాయతీలకు గా ను రిజర్వేషన్ల ప్రక్రియకు అ నుగుణంగా శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లాటరీ ద్వారా సీట్ల ు కేటాయించారు. తాండూర్ డివిజన్‌లో 8 మండలాలల్లో 262 గ్రామ పంచాయతీలకు కేటాయింపులు చేయగా, వికారాబాద్ డివిజన్‌కు సంబంధించి 12 మండలాల్లో 332 గ్రామపంచాయతీలకు లాటరీ ద్వారా సీట్ల కేటాయింపు చేశారు. రిజర్వేషన్ల ప్రక్రియకు అ నుగుణంగా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఆర్డిఒ వాసు చంద్ర, డిపిఓ జయసుధ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ విధానం ద్వారా సీట్ల కేటాయింపులు అధికారులు నిర్వహించారు.



మైత్రి ఆర్గానిక్స్ పరిశ్రమ నుండి భారీ క్రేన్ సహాయంతో రియాక్టర్లను తరలిస్తున్న దృశ్యం

### మైత్రి ఆర్గానిక్స్ మూసివేత
### అయోమయంలో కార్మికులు

**నందిగామ నవంబరు 22 ప్రభాతవార్త:** నందిగామ మండలం సిడితండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మైత్రి ఆర్గానిక్స్ పరిశ్రమ నిలిలివేతతో ఆ పరిశ్రమలో పనిచేసిన కార్మికులు అయోమయంలో పడ్డారు. పరిశ్రమ ఏర్పాటుతో ఎంతోమంది చుట్టుపక్కల గిరిజనులు, కార్మికులు ఉపాధి పొంది తమ జీవితాలను వెలిగించుకున్నారు. వ్యాపార లావాదేవీలో వచ్చిన మార్పుల కారణంగా అర్ధాంతరంగా కంపెనీ మూసివేయడంతో వారి జీవనం ప్రశ్నార్థకంగా మారింది. ఈ పరిశ్రమను మరో చోటుకి తరలించడంతో కార్మికులు వారి కుటుంబీకులు డోలాయమానంలో పడ్డారు. ఇన్నాళ్లు పనిచేసిన కార్మికులకు అన్ని విధాలుగా పరిశ్రమ యాజమాన్యం ఆదుకోవాలని కార్మికులు మొరపెట్టుకున్నారు.



సిఎం పర్యటన ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

## 24న సిఎం కొడంగల్ పర్యటన

**కొడంగల్, నవంబరు 22 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల 24న కొడంగల్ నియోజకవర్గానికి రానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. శనివారం కొడంగల్ నియోజకవర్గం ఎన్కెపల్లి గ్రామ శివారులో అక్షయపాత్ర భూమిపూజ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నిరంతర విద్యుత్ సరఫరా, రెండు అంబులెన్స్‌లు, వైద్య సౌకర్యాలు అన్నింటిని ఏర్పాటు చేయాలని సంభందిత అధికారులకు కలెక్టర్ సూచించారు. శానిటేషన్, బారికేడ్స్, మొబైల్ టైయిలెట్స్, త్రాగునీరు, స్టేజి ఏర్పాట్లు, విఐపి పార్కింగ్ పూర్తి ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులకు ఆదేశించారు. పోలీస్ శాఖ బందోబస్తు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ఈనెల 24న రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలనీ, ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ముందు జాగ్రత్తగా ఫైర్ ఇంజన్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. కలెక్టర్‌తో పాటు ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ రాజేశ్‌రెడ్డి, కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, ఆర్అండ్‌బి, ఎలక్ట్రిసిటి రవికుమార్, మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్, తహశీల్దార్ రాంబాబు, సంభందిత అధికారులు తదితరులు ఉన్నారు.

# గ్రామాల్లో కానరాని కోలాహాలం

### సర్పంచ్‌గా పోటీకి యువత నిరాసక్తత

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** స్థానిక సంస్థల ఎన్నికల దగ్గర పడుతున్నా గ్రామాల్లో కోలాహలం పెద్దగా కనిపించడం లేదు. ప్రత్యేకించి యువత తీవ్ర నైరాశ్యంలో కొట్టుమిట్టాడుతున్నారు. సర్పంచ్‌గా పోటీ చేయాలంటే భారీగా ఖర్చులు భరించాల్సి వస్తుందని అంటున్నారు. జనరల్ స్థానంలో చిన్న గ్రామపంచాయతీకైనా కనీసం 20 లక్షల రూపాయల ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు. నగర, పట్టణ శివారు ప్రాంతాల్లో కోట్లు కుమ్మరించినా విజయం ఎటువైపు ఉంటుందో చెప్పలేమని అంటున్నారు. ఇరవై సంవత్సరాల క్రితం జరిగిన పంచాయతీ ఎన్నికలతో బేరీజు వేస్తే ఖర్చులు తడిసి మోపడై పదింతలు రెట్టింపు అవుతున్నాయి. గడచిన ఐదారేండ్లుగా రియల్ ఎస్టేట్ రంగం కూడా అనుకూలించక డబ్బులు లేని పరిస్థితిలో నెలకొంది. గతంలో ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం ఎక్కడా ఖర్చులు పెట్టడం లేదు. పంచాయతీ ఎన్నికలు మొదలుకుని పార్లమెంటు ఎన్నికల వరకు నిబంధనలు అమలు కావడం లేదు. గతంలో పేరు ప్రఖ్యాతలు ఉన్న నేతను సర్పంచ్‌గా ఎన్నుకునే వారు. తర్వాత కాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి పేరున్న అభ్యర్థిని బలపరిచారు. ఇప్పుడు నోటుకు ఓటు వేసే పరిస్థితి నెలకొందని అభ్యర్థులు వాపోతున్నారు. అంతేకాకుండా మద్యం పంపిణీ కూడా తప్పదని అంటున్నారు. 2001 గ్రామపంచాయతీ ఎన్నికల్లో జనరల్ స్థానంలో సర్పంచ్ అభ్యర్థి అనధికారిక వ్యయం రూ.20 వేలకు మించలేదని గుర్తు చేస్తున్నారు. 2006-07 నాటికి రూ.2 లక్షలకు వరకు వ్యయం చేసినట్లు చెబుతున్నారు. 2019 ఎన్నికల నాటికి రూ.25 లక్షల వరకు వెచ్చించినట్లు ఓ మాజీ సర్పంచ్ తెలిపారు. అదీ మారుమూల పల్లెటూరులో వెచ్చించిన ఖర్చు అన్నారు. ఈసారి తక్కువ ఓటర్లున్న మారుమూల గ్రామపంచాయతీలోనే రూ.25 లక్షల వరకు ఖర్చవుతుందని అంటున్నారు. అదే పట్టణ, నగర శివారు ప్రాంతాల్లో రూ.కోటి నుంచి 2 కోట్ల రూపాయల వరకూ జేబులకు చిల్లు పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఓటుకు రూ.100 వరకు ఇచ్చేవారమని, ఇప్పుడు ఓటుకు రూ.ఐదు వేల వరకూ ఇవ్వాల్సి వస్తుందని అంటున్నారు. మద్యం పంపిణీ, ఎన్నికల్లో పని చేసే వారి ఖర్చులు, గ్రామంలో పెద్ద మనుషులకు నజరానాలు ఇవ్వాల్సి ఉంటుందని చెబుతున్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఎన్నికలంటే వెనకంజ వేస్తున్నారు. మునుపటితో పోల్చుకుంటే 60 శాతం గ్రామాలలో నిరుత్సాహంగా ఉన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టిన వ్యాపారులు ఇంకా చిక్కుల్లోనే ఉన్నారు. అప్పు చేసి భూముల్లో పెట్టుబడి పెట్టిన వారు వడ్డీలు కట్టలేని పరిస్థితులో కొట్టుమిట్టాడుతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో లాభాలు వచ్చినవారే ఎన్నికల్లో అధిక ఖర్చులు పెట్టేందుకు ముందుకు వస్తుంటారు. ఈసారి ఆ పరిస్థితి కనిపించడం లేదని అంటున్నారు.

# పక్కాగా గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు ఉండాలి

### కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబరు 22 ప్రభాతవార్త :** డిసెంబర్ 8, 9వ తేదీలలో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ కు సంబంధించి ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం మైల్కుంట తాండలో డిసెంబర్ 8 మరియు 9వ తేదీలలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించే ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పరిశీలించారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను, హెలిప్యాడ్ పనులను పరిశీలించారు. గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లుకు తావ్వివకుండా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ తమ విధులని బాధ్యతో నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కలెక్టర్ వెంట కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, ఏసీపీ కె.వి.రాజు, తహశీల్దార్ గోపాల్, విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తపాలా, రైల్వే శాఖల భూ సమస్యలు పరిష్కరించాలి

### తహసీల్దార్లకు మేడ్చల్ కలెక్టర్ మనుచౌదరి ఆదేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 22, ప్రభాతవార్త :** తపాలా, రైల్వే శాఖలకు సంబంధించిన అ భూ సమస్యలను క్షేత్రస్థాయిలో తహసీల్దార్లు పర్యటించి పరిశీలించి వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశించారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో తహసీల్దార్లతో సమీక్ష సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో గల తపాల, రైల్వే శాఖలకు సంబంధించిన భూసమస్యలను, నిర్మాణ పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో తహసీల్దార్లు పర్యటించి పరిశీలించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలని ఆదేశించారు.

తపాలా శాఖ ఉన్నతాధికారులు, రైల్వేశాఖ ఇంజనీరింగ్ అధికారులు దీనిలో పాల్గొని జిల్లాలో ఉన్న సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. దీనికి కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఆ తరువాత భూభారతి, సాధాబైనామా, రెవెన్యూ సదస్సులో వచ్చిన ధరఖాస్తులు తహసీల్దార్ల ఆన్‌లైన్‌లో లాగిన్‌లలో పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. కోర్టు కేసులకు సంబంధించి పిటిషన్లు వేసి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ శాఖకు సబ్‌స్టేషన్లు నిర్మించటానికి అవసరమైన స్థలాన్ని కేటాయించటానికి వారితో సహకరించాలని కలెక్టర్ ఆదేశించారు.




తపాలా, రైల్వే శాఖలకు సంబంధించిన భూసమస్యలపై తహసీల్దార్ల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండ కాపాడాలని, సమస్యాత్మక మైన కేసులను తన దృష్టికి తీసుకరావాలని కలెక్టర్ మనుచౌదరి తహసీల్దార్లకు సూచించారు. ఈ సమావేశంలో ఎల్‌బినగర్ జోనల్ కమిషనర్ హేమంత్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, డిప్యూటీ కలెక్టర్లు మోక్షిత, బరిరా ఫరీద్, ఆర్డీఓలు ఉపేందర్‌రెడ్డి, శ్యాంప్రకాశ్, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# వజ్రేశ్‌కే మేడ్చల్ డిసిసి పగ్గాలు

### ఏఐసిసి నుంచి ఉత్తర్వులు జారీ- నిరాశలో ఆశావహులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 22, ప్రభాతవార్త :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా తోటకూర వజ్రేశ్ యాదవ్ (మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి) నియమితులయ్యారు. ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ తెలంగాణలోని జిల్లాలకు కొత్త డిసిసి అధ్యక్షులు నియమితులైనట్లు ఉత్తర్వులను జారీ చేశారు. దీనిలో భాగంగా మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు నూతన డిసిసి అధ్యక్షులుగా తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీనికి జిల్లాలోని పలువురు కాంగ్రెస్ నేతలు డిసిసి అధ్యక్ష పదవి కోసం పోటీ పడిన సంగతి తెలిసిందే. అయితే ఈ సారి జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గాల వారీగ కాంగ్రెస్ పార్టీ సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలను పార్టీ పరిశీలకులు తీసుకున్న సంగతి తెలిసిందే. జిల్లాలోని మేడ్చల్, మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్ అసెంబ్లీ ఐదు నియోజకవర్గాలలో సమావేశాలు ఏర్పాటు చేసి అభిప్రాయాలు తీసుకోవటం జరిగింది. దీనిలో సుమారు ఎనిమిది మంది వరకు జిల్లాలో డిసిసి అధ్యక్ష పదవిని ఆశించారు. అయితే టిపిసిసి నుంచి ప్రతిపాదనలను ఏఐసిసికి పంపటం, పరిశీలించి అధిష్టానం ఎట్టకేలకు డిసిసి నూతన అధ్యక్షులను నియమించి పార్టీ అధికారికంగ ప్రకటించటం జరిగింది. దీనిలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ను నియమించటంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంత హర్షం వ్యక్తం చేశారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తోటకూర వజ్రేశ్‌యాదవ్ పోటీ చేసి ఒటమిని చవిచూడటం జరిగిన సంగతి తెలిసిందే. ఇక ప్రస్తుతం మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా కొనసాగుతూ వస్తున్నారు. ఇక మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు నూతన డిసిసి అధ్యక్షులుగా తోటకూర వజ్రేశ్‌యాదవ్ నియమితులు కావటం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులుగా తోటకూర వజ్రేశ్‌యాదవ్ నియమితులు కావటంతో డిసిసి అధ్యక్ష పదవిని ఆశించిన మిగతా ఆశావహులు ఖంగుతిన్నట్లు చెప్పవచ్చు. ప్రధానంగా డిసిసి అధ్యక్ష పదవి కోసం ఇప్పటి వరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా కొనసాగిన సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి మరోసారి డిసిసి అధ్యక్ష పదవిని ఆశించినప్పటికీ అధిష్టానం కొత్త వారికి అవకాశం కల్పించింది. అదే విధంగా డిసిసి అధ్యక్ష పదవి కోసం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ కూడ ఆశించారు. అదే విధంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ సైతం డిసిసి అధ్యక్ష పదవిని ఆశించారు. మేడ్చల్ ఎ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డితో పాటు మరి కొందరు నాయకులు కూడ డిసిసి అధ్యక్ష పదవిని ఆశించారు. టిపిసిసి మాత్రం మూడు పేర్లను పంపినట్లు, వీరిలో తీరా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగ ఉన్న తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ను నియమించటంతో ఆశావహులను ఖంగుతినిపించిందని చెప్పవచ్చు. డిసిసి అధ్యక్ష పదవిని ఆశించిన వారు కొత్త అధ్యక్షునికి సహకరిస్తారా విభేధాలు కొనసాగు తాయా అనేది వేచి చూడాల్సిందే మరీ..మేడ్చల్ నియోజకవర్గంకు డిసిసి అధ్యక్ష పదవి దక్కటంతో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడే అవకాశం ఉంటుందని చెప్పవచ్చు. డిసిసి అధ్యక్ష పదవి ఆశించి భంగపడ్డ నాయకుల్లో మాత్రం కొంత వరకు అసంతృప్తి ఉండవచ్చుని చెప్పవచ్చు.



తోటకూర వజ్రేశ్‌యాదవ్

# నకిలీ విత్తనాలు అమ్మితే రూ.20లక్షల వరకు జరిమానా

### జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రకళ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 22, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో జిల్లా రైతు సంఘాల సమాఖ్య సమావేశం జరిగింది. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా రైతు సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఎం.సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగింది. దీనిలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ పలువురు రైతులు పాల్గొన్నారు. దీనిలో జిల్లాలో యాసంగి వరిధాన్యం సన్నరకంకు రైతులకు అందలేదని ఈ విషయాన్ని, అదే విధంగా రైతులకు కొందరికి జిల్లాలో 2లక్షల రుణమాఫీ కూడ అందలేదని ఈ విషయాలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి ప్రజావాణిలో, అదే విధంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి దృష్టికి తీసుకవెళ్లాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు జిల్లా అధ్యక్షులు ఎం.సంజీవరెడ్డి తెలిపారు. లింగాపూర్‌తండలో సాదాబైనామాల అమలు విషయంపై, రికార్డులలో అవతవకలపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వాలని చర్చించినట్లు తెలిపారు. రైతు రుణమాఫీ రానివారికి న్యాయం జరగటానికి మండలాల వారీగ కన్వీనర్లను ఏర్పాటు చేయాలని చర్చించినట్లు తెలిపారు. కొత్త విత్తన చట్టం కొరకు రైతులు సలహాలు, సూచనలు, అభిప్రాయాలు రాతపూర్వకంగ ఇవ్వాలని డిఎఓ చంద్రకళ సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మితే 10లక్షల నుంచి 20లక్షల వరకు జరిమానా వర్తిస్తుందని ఆమె అన్నారు. ఈ సందర్భంగ సమావేశ అనంతరం మేడ్చల్ జిల్లా రైతుసంఘాల అధ్యక్షులు ఎం.సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతు రుణమాఫీ, యాసంగి వరిధాన్యం సన్న రకంకు బోనస్ అందని విషయాలను రాష్ట్ర ప్రభుత్వానికి తీసుకువెళ్లాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వరిధాన్యం బోనస్ సుమారు జిల్లాలో 1కోటి20లక్షల రూపాయల వరకు రైతులకు అందాల్సి ఉందన్నారు. సమావేశంలో జిల్లా రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.



జిల్లా రైతు సంఘాల సమాఖ్య సమావేశంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు ఎం.సంజీవరెడ్డి, డిఎఓ చంద్రకళ తదితరులు




## కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ సిఐటియు నిరసనలు

అలియాబాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహించిన దృశ్యం



కిరణా దుకాణాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## స్వయం ఉపాధి కోసం రూ.30వేలు సహాయం

**కొత్తూరు, నవంబరు 22, ప్రభాతవార్త;** ఆర్థిక పునరావాస కార్యక్రమంలో భాగంగా శనివారం కొత్తూరు మండలం చేగురు గ్రామంలో ఓ నిరుపేద జీవనోపాధికి చేయూత లభించింది. తనకు సహాయంగా అందిన రూ.30వేలతో కంచ కృష్ణయ్య కిరాణా దుకాణం ఏర్పాటు చేసుకున్నారు. డాక్టర్ నోయెల్ వేద్ సదన్, సెంటర్ అడ్మిన్ కత్తుల వంశీ, విజన్ సెంటర్ కోఆర్డినేటర్ అంజనేయు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇలాంటి చిన్న సహాయం ఒక కుటుంబం జీవితాన్ని మార్చగల శక్తి కలిగి ఉంటుందన్నారు. గ్రామాల్లో పేదలకు ఆర్థిక పునరావాసం చాలా అవసరమన్నారు. తనకు ఇచ్చిన చేయూతకు కృష్ణయ్య కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురై దాతలకు కృతజ్ఞతలు చెప్పారు. ఆర్థిక ఇబ్బందులతో జీవనం గడవక ఒడుదుడుకులు ఎదుర్కొంటున్న తమకు ఇది ఎంతో మేలు చేకూరుతుందన్నారు. సహాయం అందించిన ప్రతీపతోపాటు ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ నాట్కో సెంటర్ కొత్తూరు వారికి రుణపడి ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సిబీఆర్ కోఆర్డినేటర్ విలాస్ లోఖండే, జూనియర్ అడ్మినిస్ట్రేటర్ రామకృష్ణ, మహిళా సంఘం అధ్యక్షురాలు చంద్రకళ, మాజీ సర్పంచ్ అంజమ్మ, ఆశ కార్యకర్తలు శోభ, కృష్ణవేణి, రాజు, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు

## లేబర్ కోడ్లను రద్దు చేయకపోతే ఉద్యమిస్తాం

**కొత్తూరు, నవంబరు 22, ప్రభాతవార్త :** నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి లేనిపక్షంలో దశాల వారీగా పోరాటాలు చేస్తామని సిఐటియు కొత్తూరు మండల కన్వీనర్ బిసా సాయిబాబు పేర్కొన్నారు. శనివారం ఐఓసీఎల్ కార్మికులతో కలసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల పట్ల శాపంగా మారిందని, వారిని ఓటుబ్యాంక్ వరకే పరిమితం చేశారని ఆరోపించారు. కనీసవేతనాలు కూడా అమలు చేయని బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. 45 కార్మిక చట్టాలను 4 కోడ్లుగా మార్చటమే ఇందుకు నిదర్శనమన్నారు. కార్పొరేట్ శక్తులను మరింత ధనవంతులుగా చేయడమే బిజెపి లక్ష్యమని మండిపడ్డారు. ఇకనైనా నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని లేనిపక్షంలో రాబోయే కాలంలో దశల వారీగా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు శ్రీనివాస్. ప్రహలాద్, శేఖర్, సోంలనాయక్, భాస్కరరెడ్డి, కుమార్, నిరంజన్, అక్బర్. బాబు రామి, నందిగామ మండల కన్వీనర్ కొంగరి నరసింహులు పాల్గొన్నారు.



యాచారం జడ్పీహెచ్ఎస్‌లో పాల్గొన్న బిజెపి నాయకులు విద్యార్థులు

## ఘనగా వందేమాతరం 150 వసంతాల ఉత్సవం

**యాచారం, నవంబరు 22, ప్రభాతవార్త :** వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో యాచారం మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉత్సవాలు నిర్వహించారు. విద్యార్థులతో కలిసి వందేమాతరం గీతం ఆలపించి దాని ప్రత్యేకతను వివరించారు. ముఖ్య అతిథిగా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ పాల్గొన్న ఈ కార్యక్రమలో కుమ్మరి గూడెం పురుషోత్తం, ఆంబోజి జగదీశ్ యాదవ్, రాయకంటి విజయ్ కుమార్, దేవరకొండ ఈశ్వర్, నాయిని పాండు రెడ్డి, తాండ్ర రవీందర్, పగడాల శ్రీశైలం, పల్లపు నరేష్, మాధం జంగయ్య, నడుకుడి కృష్ణ, పత్తి రాజు, అండెకర్ సురేష్, బూత రాజు నాగరాజు, కొండాపురం నాగరాజు, సంగేమ్ శ్రీనాథ్, కుంచారం సందీప్ రెడ్డి, కర్నాటి రాజుతో పాటు జెడ్పిహెచ్ఎస్ యాచారం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



మాల్ మార్కెట్ కేంద్రంలో నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు, కార్మికులు

## కార్మికులను కట్టుబానిసలుగా చేస్తున్నారు

**యాచారం, నవంబరు 22, ప్రభాతవార్త :** కార్మిక హక్కులను హరించే 4 లేబర్ కోడ్ ల అమలుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషలను వెంటనే ఉపసంహరించుకోవాలని చందు నాయక్ డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మండల పరిధిలోని మాల్ వ్యవసాయ మార్కెట్ అమాలి కార్మికుల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు యాచారం మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్ మాట్లాడుతూ.. ఆత్మనిర్భర్ పేరుతో బిజెపి ప్రభుత్వం బరితగించి కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడుదారులకు దాసోహం చేస్తూ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మారుస్తోందన్నారు. లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోని పక్షంలో దేశ వ్యాప్తంగా కార్మికులను చైతన్యపర్చి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు బట్టు సత్యనారాయణ, నాయకులు కాగు నరసింహ, సుజాత, అబ్బయ్య, గునుగంటి జంగయ్య, రెడ్డి మోని నరసింహ తదితరులు పాల్గొన్నారు.



వీరన్నపేట చేరువులో చేప పిల్లలను వదులుతున్న దృశ్యం

## జిల్లేడు చౌదరిగుడా చెరువుల్లో చేప పిల్లలు విడుదల

**జిల్లేడు చౌదరిగూడెం, నవంబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం మత్స్యశాఖ కార్మికులకు చేప పిల్లలను పంపిణీ చేశారు. శనివారం జిల్లేడు చౌదరిగుడా మండలంలోని వీరన్నపేటకు 22,500, వీరసముద్రం 4,400, చేగిరెడ్డి ఘనపూర్‌కు 51,000, పెద్ద ఎల్కిచర్లకు 83,400, చలివేంద్రంపల్లికి 23,000 చొప్పున చేప పిల్లలను సొసైటీల ద్వార చెరువులలో వదిలారు. వీరన్నపేట ఎఫ్ సి ఎస్ ప్రెసిడెంట్ పల్లెల మొగులయ్య ఆధ్వర్యంలో చేప పిల్లల పంపిణీ చేసినట్లు పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎల్కిచర్ల అధ్యక్షుడు రావుల యాదయ్య, చేగిరెడ్డిఘనపూర్ అధ్యక్షుడు నర్సిములు, చలివెంద్రంపల్లి అధ్యక్షుడు రవి, వీరసముద్రం అధ్యక్షుడు నర్సిములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సాధనకు యువత పనిచేయాలి

**కొత్తూరు, నవంబరు 22, ప్రభాతవార్త;** వికసిత్ భారత్ లక్ష్యంతో యువత ముందుకు రావాలని బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు బసవ లక్ష్మీనరసయ్య పిలుపు నిచ్చారు. వందేమాతరం గీతం వెలువడి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుం టున్న సందర్భంలో కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో బిజెపి పార్టీ కొత్తూరు మున్సిపల్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్ ఆధ్వ ర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతథిగా హాజరైన బసవ లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ వందేమాతరం కేవలం ఒక గీతం కాదని, భారత మాత గౌరవమని, మన స్వాతంత్ర్య



సమావేశంలో మాట్లాడుతున్న బసవ లక్ష్మీనరసయ్య

సమరయోధుల ఆత్మవిశ్వాసానికి ప్రతీక అని పేర్కొన్నారు. బంకిమ్‌చంద్ర చటర్జీ రచించిన ఈ గీతం భగత్‌సింగ్, సుభాష్‌చంద్రబోస్, వీరసావర్కర్ వంటి మహనీయులను స్వాతంత్ర్య పోరాటంలో ఉత్సాహపరిచిందని గుర్తుచేశారు. నేటి యువత వందేమాతరం గీతం నుంచి ప్రేరణ పొందుతూ వికసిత్ భారత్ సాధన వైపు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని, విద్యార్థులు దేశభక్తి భావంతో ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బావండ్ల మాణిక్యం, బీజేపీ సీనియర్ నాయకులు తుప్పర గణేష్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి కోస్గి మల్లేష్, ఉపాధ్యక్షులు వడ్ల ప్రభాకర్, కార్యదర్శి శివ, నాయకులు వేణ్గోపాల్ చారి, శ్రీశైలమప్ప, అందే బాబయ్య, అశోక్ గౌడ్, అమడపురం నరసింహ గౌడ్, పాల్గొన్నారు.

# ఆడబిడ్డ వివాహానికి నేతల చేయూత

**కేశంపేట, నవంబరు 22, ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన పొలమెని శేఖర్ చెన్నమ్మ దంపతుల కుమార్తె వివాహ ఖర్చుల కోసం స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి నేతృత్వంలో చేయూత ఇచ్చారు. రూ.10 వేలు విలువైన నిత్యావసర సరుకులు అందిం చారు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లా డుతూ గ్రామంలో నిరుపేదలైన ఆడబిడ్డ పెళ్లిళ్లకు గతంలో కూడా చేయూత ఇచ్చామని, ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో సంతృప్తిని ఇస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుత్తి శేఖర్, గుత్తి చంద్రయ్య, చిట్టి రెడ్డి రాంరెడ్డి, కల్వకోలు నిరంజన్, శంభులశేఖర్, ఆలూరు నరసింహారెడ్డి, కందన శివయ్య, లాలమోని పాండు, లక్ష్మయ్య, పొలమెని అంజయ్య, సత్తయ్య, చెన్నయ్య, బాషమెని సాయన్న, రొయ్యల శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు. మరోవైపు పొలమోని శేఖర్ చెన్నమ్మ కూతురు తులసి వివాహానికి షాద్ నగర్



నిత్యావసర సరుకులు అందజేస్తున్న నాయకులు

వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లక్మినారాయన గౌడ్ రూ.5వేలు, గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు 50 కేజీల బియ్యం, రూ.10వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సావిత్రి బాలరాజు గౌడ్ ఉప సర్పంచ్ రాంరెడ్డి, ఎంపీటీసీ యాదయ్య, గోసిక నర్సింలు, ఆంజనేయులు, పురుషోత్తం గౌడ్, శేఖర్ గౌడ్ లాలమోని ఆంజనేయులు, తాడూరి మల్లేష్, కుమ్మరి యాదగిరి, చాపల జంగయ్య, కటిక నరేష్, కిషోర్ పొగుల మల్లేష్, అరవిందరెడ్డి, కావలి చెంద్రయ్య, గోపాల్ నాయక్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిఐ నందీశ్వర్, ప్రధానోపాధ్యాయులు పాండురంగారెడ్డి

## స్వీయ నియంత్రణ ఉంటేనే ఉజ్వల భవిత

**యాచారం, నవంబరు 22, ప్రభాతవార్త :** క్రమశిక్షణ స్వీయ నియంత్రణ ఉన్నప్పుడే నేటి విద్యార్థులు రేపటి బాధ్యత గల పౌరులుగా తయారు అవుతారని యాచా రం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నందీశ్వర్ అన్నారు. శనివారం యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద ఉన్నత పాఠశాలలో విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ ముఖ్య అతిథులుగా స్వపరిపాలన దినోత్సవం కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.. విద్యార్థులలో ప్రశ్నించే తత్వం ఉన్నప్పుడే ఉన్నతంగా రాణిస్తారని వారు అన్నారు. సమాజంలో గౌరవంగా బ్రతకడానికి చదువు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఈ స్థాయిలో ఉన్నానని గుర్తు చేశారు. చదివిన విషయానికి అర్థం తెలుసుకొని ఆచరించినప్పుడే దానికి విలువ ఉంటుందని తెలిపారు. చరవాణి, టెలివిజన్ లు విద్యార్థుల విలువైన కాలాన్ని వృధా చేస్తాయని గుర్తు చేశారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాధానం ఇచ్చిన వారికి చాక్లెట్ ఇచ్చి అభినందించారు.స్వపరిపాలన దినోత్సవం లో ఉపాధ్యాయులుగా, అధికారులుగా చక్కటి ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తు పాండురంగారెడ్డి, ఉపాధ్యాయులు స్వప్న, రాణి, శ్రీనివాస్, వీరమణి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూడూరులో తప్పిన పెను ప్రమాదం

### ఆర్‌టిసి బస్సును ఢీకొట్టిన లారీ ప్రయాణీకులు సురక్షితం

**పూడూరు, నవంబరు 22, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా పూడూరు మండలం రాకంచెర్ల వద్ద శనివారం హైద్రాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం పరిగి డిపోకు చెందిన టిజి 34జడ్0092 నెంరుగల్ల ఆర్టీసి బస్సు 30 మంది ప్రయాణీకులతో పరిగినుండి హైద్రాబాద్‌కు వెళుతుండగా మార్గమధ్యలో పూడూరు మండలం పరిధిలోని రాకంచెర్ల ఇండస్ట్రీయల్ నుండి జాతీయరహదారిపైకి వస్తున్న లారీ అకస్మాత్తుగా బస్సును ఢీకొంది. దీంతో బస్సు సైడ్ అద్దాలు పగిలిపోయాయి. ప్రయాణీకులకు ఎలాంటి ప్రమాదం జరుగక పోవడంతో సంబంధిత అధికారులతోపాటు స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

ఆర్టీసి యాజమాన్యంతో లారీ ఓనర్ సయోధ్య కుదుర్చుకున్నట్లు తెలిసింది.

# భక్తి భావంతోనే ధర్మాచరణ సాధ్యం

**కొందుర్గు, నవంబరు 22, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ భక్తి భావము పెంపొందించుకున్నప్పుడే ఆ గ్రామము అన్ని విధాలుగా ప్రశాంతతతో పాటు అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం నాడు మండల పరిధిలోని అయోధ్యపూర్ తండాలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. పూజారులు గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల తండాలో ఆంజనేయస్వామి దేవాలయం నిర్మించుకోవడం ఎంత గొప్ప విషయమని ఆయన గ్రామస్తులను అభినందించారు.

దేవాలయం నిర్మించుకోవడమే కాదు, ప్రతి ఒక్కరు భక్తి భావము పెంచుకొని దేవాల యంలో నిత్యం పూజలు చేయాలని ఆయన సూచిం చారు. ఏ గ్రామంలోనైతే భక్తి భావం ఉంటుందో ఆ గ్రామములో మంచి వాతావరణం ఉంటుందని,



నూతన దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఎలాంటి చెడు సంఘటనలు జరగవని అన్నారు. అంతేకాకుండా ప్రశాంతత కూడా ఉంటుందని అన్నారు. భక్తి బలం ధైర్యానికి శ్రీ హనుమంతుడు ప్రతిబింబంగా నిలుస్తారని హనుమంతుని పూజించే వారు సకల సంతోషాలతో జీవిస్తారని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు.

శనివారం అయోధ్యపురముతండాలో కొత్తగా నిర్మించిన శ్రీ అభయ హనుమాన్ దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమం కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ జటావత్ మంగులాలు నాయక్, వివిధ పార్టీల నాయకులు కృష్ణారెడ్డి, శ్రీధర్ రెడ్డి, కావాలి యాదయ్య, కేతవత్ గోపాల్ నాయక్, పురుషోత్తం రెడ్డి, చంద్రశేఖర్, బి. పెంటయ్య కేకే కృష్ణ బి.నరేందర్ రాములు గౌడ్ దర్గా రామచంద్రయ్య, లక్ష్మణ్ నాయక్, యాదగిరి, గోపాల్ నాయక్, శేఖర్ రవి గౌడ్ విజయ్ సత్యంతో పాటు భక్తులు వివిధ తండాలు ప్రజలు తదితరులు

# పేదల సొంతింటి కలను నిజం చేస్తున్నాం

### మేడ్చల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్

**శామీర్‌పేట, నవంబరు 22, ప్రభాతవార్త :** పేద కుటుంబాలకు సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని, ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి గృహప్రవేశం చేయించటంతో లబ్దిదారుల్లో సంతోషం వ్యక్తం అవుతుందని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ స్పష్టం చేశారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని హకీంపేట్‌లో ఇందిరమ్మ ఇళ్లను ఆయన ప్రారంభించి లబ్దిదారులు ఉల్లి మంజుల-శ్రవణ్‌కుమార్ దంపతులను గృహప్రవేశం చేయించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు 5లక్షల రూపాయలు మంజూరు చేయటంతో లబ్దిదారులు ఇందిరమ్మ ఇళ్లను సకాలంలో నిర్మించుకున్నారని ఆ ఇళ్లు నిర్మాణం పూర్తి జరిగి గృహ ప్రవేశం జరుపుకోవటం పట్ల లబ్దిదారులకు పలువురు నాయకులు అభినందనలు తెలియజేశారు. తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. హకీంపేట్‌లో 3ఇళ్లు, సింగాయిపల్లిలో 3 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావటంతో నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి నిర్మాణాలు పూర్తి చేస్తూ పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నట్లు తెలిపారు. ఇళ్లు నిర్మించుకున్న వారికి దశల వారీగ ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు లబ్దిదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు సంక్షేమ పథకాలు అందించటం జరుగుతుందన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో పేదల కోసం 3,500 ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. మండలాల్లో, మున్సిపాల్టీల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జోరుగా జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పొందిన వారికి ఇళ్లునిర్మించి అందజేయటం ప్రభుత్వ బాధ్యతగా కొనసాగుతుందని వజ్రేశ్‌యాదవ్ స్పష్టం చేశారు. మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేష్, తూంకుంట మున్సిపల్ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ డిఈ అశోక్‌కుమార్, ఏఈ కమలాకర్, మున్సిపల్ మేనేజర్ శ్రవణ్‌కుమార్, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్‌యాదవ్, శామీర్‌పేట మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, తూంకుంట మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్ యాదవ్, మేడ్చల్ ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆర్.శ్రీనివాస్‌యాదవ్, వి.శశాంత్, ఎండి జాఫర్, పి.కృష్ణ, పి.బాల్‌రాజ్,



హకీంపేట్‌లో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి గృహప్రవేశం చేయిస్తున్న తోటకూర వజ్రేశ్‌యాదవ్ తదితర నేతలు

పొన్నాల్ మాజీ ఉపసర్పంచు గడ్డం రమేశ్, కాంగ్రెస్ నాయకులు కత్తి రమేశ్, తిగుళ్ల మురళీగౌడ్, పి.ధర్మారెడ్డి, ఎం.మల్లేశ్‌యాదవ్, టిఆర్.రవీందర్‌గౌడ్, టి.దర్శన్‌గౌడ్, వై.బిక్షపతి, గట్టు ప్రదీప్‌కుమార్, నర్సింగ్‌రావు, ఆర్.శశిధర్‌రెడ్డి, ఎం.సాయికుమార్, ఎన్.మల్లేశ్‌గౌడ్, టి.శ్రీకాంత్, వినోద్, పి.శ్రీనివాస్‌రెడ్డి, కేశవులు, సిహెచ్ నర్సింగ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



పొన్నాల్‌లో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన దృశ్యం

**పొన్నాల్ గ్రామంలో**

మూడుచింతలపల్లి మున్సిపాల్టీ పరిధిలోని పొన్నాల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను కూడా ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్ ప్రారంభించారు. మున్సిపల్ పార్టీ అధ్యక్షులు డి.వెంకటేశ, స్థానిక మాజీ ఉపసర్పంచు గడ్డం రమేశ్‌ల ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హౌజింగ్ డిఈ అశోక్‌కుమార్, ఏఈ సుబాష్‌రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ మాజీ ఉపసర్పంచు గడ్డం రమేశ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, మూడుచిం తలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు డి.వెంకటేశ, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్, శామీర్‌పేట మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, మేడ్చల్ ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, కాంగ్రెస్ నాయకులు వై.బిక్షపతి, నర్సింగ్‌రావుగౌడ్, పాండుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



విదార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పింస్తున్న ఉపాధ్యాయులు

## బడి బయట పిల్లలపై ఇంటింటా సర్వే

**కుల్కచర్ల, నవంబరు 20, ప్రభాతవార్త :** బడి బయట పిల్లలను గుర్తించేందుకు సిఆర్పీలు సర్వే చేపడుతున్నారు. శనివారం మండల పరిధిలోని చెల్లాపూర్ గ్రామంలో సిఆర్పీ గాంగ్యనాయక్, ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కుమార్‌తో కలిసి సర్వే చేపట్టారు. బడి బయట ఉన్న విదార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. క్రమం తప్పకుండా పాఠశాలకు పంచాలిని సూచించారు. 15 సంవతత్సరాల నుండి 19 వమస్సు ఉన్న ప్రతి విదార్థిని పాఠశాలకు పంపలని తెలిపారు.



చేతి పంపు ద్వారా నీటిని తెచ్చుకుంటున్న మహిళలు

## తాగు నీటి సమస్యను పరిష్కరించాలి

**కుల్కచర్ల, నవంబరు 20, ప్రభాతవార్త :** బస్తిలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించాలి మాజీ వార్డు సభ్యులు ఎం.వెంకటేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంగడి బజార్‌లో చేతి పంపు ద్వారా నీటిని తేచ్చుకుంటున్న వారిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలుకు ఇబ్బందులు లేకుండా బోరు మోటర్‌ను మరమతులు చేయించాలని అధికారులను కోరారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**కేశంపేట, నవంబరు 22, ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గుడా గ్రామానికి చెందిన ఈదులపల్లి రామచంద్రయ్య శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందాడు. మృతుడి కుటుంబం నిరుపేదది కావడంతో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయంగా షాద్ నగర్ శాసనసభ్యుడు వీర్లపల్లి శంకర్ రూ.5 వేలు, కేశంపేట తాజా మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి రూ.5 వేలు చొప్పున గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుల ద్వారా మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించేందుకు కృషి చేసిన గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులకు సహకారాన్ని అందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు, ఎంపీటీసీ తాండ్ర అంశాల శ్రవణ్ రెడ్డికి మృతుడి కుటుంబ సభ్యులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు గుండె రాణి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నర్సింలు, అబ్బి సుందరయ్య, శంకర్, బిక్షపతి, యాదయ్య, గుండె రాజశేఖర్, నాగిళ్ల రమేష్, గ్రామానికి చెందినకాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**రేపు జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ మెగా హెల్త్ క్యాంపు**

**యాచారం, నవంబరు 22, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం కామినేని హాస్పిటల్ సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించనున్నట్లు అధ్యక్షులు నూకం కృష్ణ పేర్కొన్నారు. క్యాంపులో బీపీ షుగర్ ఇతర వ్యాధులకు సంబంధించిన అత్యవసర సేవలకు నిపుణులచే పరీక్షలు సలహాలు సూచనలు అందజేయుచున్నట్లు పేర్కొన్నారు.అవసరమైన వారికి శస్త్ర చికిత్సల కోసం సహకార అందించనున్నట్లు పేర్కొన్నారు.అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



రోడ్డుకు మట్టి పోయిస్తున్న గ్రామస్తులు

## సొంత ఖర్చులతో రహదారి అభివృద్ధి

**జిల్లేడు చౌదరిగూడెం, నవంబరు 22, ప్రభాతవార్త :** తమ సొంత డబ్బులతో రోడ్డుకు మట్టి పోయించుకున్నారు తాండ వాసులు. జిల్లెడ్ చౌదరిగూడ మండలంలోని సూర్య పాలత్య తండా, దామరగిద్ద తండాలకు ఉన్న మట్టి రోడ్డు పూర్తిగా గుంతల మయంగ మారడంతో తాండా వాసులు చందాలు వేసుకుని రోడ్డుకు మట్టి పోయించుకున్నారు. అధికారులకు చెప్పున ఎవ్వరు పట్టిచుకోక పోవడంతో తాండా వాసులు చందాలు వసుకుని మట్టి పోయించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలత్య శంకర్ నాయక్, పాలత్య వెంకట్ నాయక్, లక్ష్మణ్ నాయక్, పెంట్య నాయక్, పాలత్య మంగ్యా నాయక్, కిషన్ నాయక్ హతి నాయక్, లక్ష్మణ్ నాయక్, ఫూల్య, రెడ్యానాయక్, భానా, పాండు నాయక్, మల్యా నాయక్, కిషన్ నాయక్, దేవుజా, పండరి, అనిల్, రాజు, గోపాల్, రూపుసింగ్, సేవ్య, శంకర్ నాయక్, వెంకట్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదస్థితిలో మహిళ మృతి

**చేవెళ్ల, నవంబర్ 22, ప్రభాతవార్త :** అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే దేవారంపల్లి గ్రామానికి చెందిన అలుగారి సుమతమ్మ(66) తన ఇంటి హాల్లో అపస్మారక స్థితిలో పడిఉండటాన్ని గమనించారు. వెంటనే ఆమెను చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, డ్యూటీ డాక్టర్ ఆమె మరణించినట్లు నిర్ధారించారు. తర్వాత పరిశీలించగా ఆమె మెడలో ఉన్న గొలుసు, చెవికమ్మలు కనిపించకపోవడంతో ఆమె మరణంపై అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు ఇవ్వగా చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**దుద్యాల్, నవంబర్ 22, ప్రభాతవార్త:** చదవు లో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా విద్యాధికారి రేణుకదేవి ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం మండలంలో ఆమె ఆకస్మిక పర్యటన చేశారు. మండలంలోని పోలేపల్లి, హకీంపేట్, దుద్యాల్ పాఠశాలల ు పరిశీలించారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలు కొనసాగుతున్న తీరు ు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సరైన సమయానికి పాఠశాలకు వస్తున్నారా? తరగతి గదులు పాఠాలు సీసీయి మెథడ్ లో పాఠాలు చెబుతున్నారా? అనే అంశాల ు గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తెలుగులో, ఇంగ్లీష్ లో చదవడం, రాయడం వస్తుందా? లేదా..? అని స్వయంగా పరిశీలించారు. విద్యార్థులతో చదివించడం, రాయించడం వంటి క్రియల ు ప్రత్యేక్షంగా చేపించారు. అనంతరం దుద్యాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక కొనసాగుతున్న కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, 100 శాతం ఉత్తీర్ణత సాధించే విద్దంగా పక్క ప్రణాళిక ు ఏర్పాటు చేసుకుని ఉపాధ్యాయులు అందుకు తగ్గట్టుగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తమమైన ఫలితాలు సాధించేల చదివించాలన్నారు. ప్రతి పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. మధ్యాహ్న భోజన విషయంలో నిర్లక్ష్యం వేయకుండా రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని. మెనూ ప్రకారం భోజనం అందించాలని వంట ఏజెన్సీలకు సూచనలు చేశారు.



అత్వెల్లిలో అమ్మవార్లకు అభిషేకం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

## వైభవంగా దేవతా విగ్రహాల ప్రతిష్ట

**ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే మల్లారెడ్డి రూ.2లక్షలు విరాళం**

**మేడ్చల్, నవంబరు 22, ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆత్వెల్లి గ్రామంలో నిర్వహిస్తున్న పోచమ్మ, ముత్యాలమ్మ దేవత విగ్రహాల ప్రతిష్టోత్సవాల కార్యక్రమం రెండో రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హోమాలు, విగ్రహ మూర్తులకు అభిషేకాలు, విగ్రహల ఊరేగింపు కార్యక్ర మాలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మేడ్చల్ ఎమ్మెల్యే మలారెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆలయంలో అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆలయం కోసం రూ. 2 లక్షల విరాళం ప్రకటించారు. అదే విదంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హన్మంత్‌రావులు ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహారెడ్డి, వివిద పార్టీల నాయకులు కొండల్‌రెడ్డి, మల్లేష్ గౌడ్, భాస్కర్ యాదవ్, రాజ మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, రమణారెడ్డి, సత్యనారాయణ, కౌడె మహేష్, శైలేందర్, పాండు గుప్త, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్ట ఉత్సవాల్లో పాల్గొన్న బిజెపి నాయకులు

## బిజెపి నేతల ప్రత్యేక పూజలు

**మేడ్చల్, నవంబరు 22, ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపాలిటీలోని అత్వెల్లిలో నిర్వహిస్తున్న పోచమ్మ, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట ఉత్సవాల్లో బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు, శైలజ హరినాథ్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, జగన్ గౌడ్, జిల్లా కోశాధికారి శ్రీకాంత్, మేడ్చల్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ప్రేమ్ దాస్, నాయకులు అర్జున్ బాబు, శోభారెడ్డి, బాబురాజ్, హరిబాబురెడ్డి, రాఘవరెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు మెమెంటోస్ అందజేస్తున్న అసోసియేషన్ సైకొరియన్ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు

## అనాధ పిల్లల ఆశ్రమంలో క్రీడా ఉత్సవాలు

**మేడ్చల్, నవంబరు 22, ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి గౌడవెల్లిలోని కృషిహోం అనాధ పిల్లల ఆశ్రమంలో బాలల దినోత్సవం పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు క్రీడా ఉత్సవాలు నిర్వహించారు. మూడు రోజులుగా నిర్వహించిన ఈ ఉత్సవాల్లో 26 పాఠశాలల విద్యార్థులు సుమారుగా 1900 మంది వాలీబాల్, బాస్కెట్బాల్, కబడ్డీ, కోకో , డ్రాయింగ్, మ్యూజికల్ చైర్, రన్నింగ్, బాల్ వాక్, డాన్స్ వంటి వివిధ విభాగాలలో పోటీలలో పాల్గొని తమ ప్రతిభను, క్రీడా స్ఫూర్తిని చాటారు. ఈ సందర్భంగా పిల్లలకు, ఉపాధ్యాయులకు రవాణా, భోజన సదుపాయాలను ఏర్పాటు చేసారు. శనివారం చివరి రోజు విజేతలకు అసోసియేషన్ సైకొరియన్ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు మెమెంటోస్, పాఠశాలలకు స్పోర్ట్స్ కిట్స్ అందజేశారు. ఈ కార్యక్రమములో అసోసియేషన్ ప్రెసిడెంట్ భాస్కర్ రావు. కర్నల్ వి వి రావు, లెఫ్టనెంట్ కర్నల్ జికె రావు, కృషి డైరెక్టర్ శామ్యూల్, గారు, సిబ్బంది రవికుమార్, వెంగల్ రావు , వెంకటేష్, భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పోరాటశక్తిగా వందేమాతర గీతం

**షాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త :** వందేమాతర గీతం మన స్వాతంత్ర్య పోరాటానికి శక్తిగా నిలిచిందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్రెడ్డి, మండల అధ్యక్షుడు మద్దూరి మాణయ్య అన్నారు. వందేమాతరం గీతం వెలువడి 150 సంవత్సరాలు కావస్తున్న శనివారం మండల పరిధిలోని నాగర్‌డ శ్రీ చైతన్య స్కూల్లో లో సామూహికంగా గీతాన్ని పాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వందేమాతరం ఒక గీతం కాదని భారతమాత గౌరవానికి ప్రతీక అని అన్నారు. ఈకార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ కరస్పాండెంట్ ప్రసాద్, నాయకులు మహేందర్, అనంతం, సురేష్ గౌడ్, రవి, రాఘవేందర్, శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

**షాబాద్, నవంబర్ 22, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వేతనాల నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని సిఐటియూ చందన్వెల్లి ఇండస్ట్రీస్ క్లస్టర్ కన్వీనర్ దేవేందర్ అన్నారు. శనివారం చందన్వెల్లి పారిశ్రామిక వాడలో ఆయన మాట్లాడుతూ.. వేతనాలు, సామాజిక భద్రత, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం లాంటి కోడ్స్ను వెంటనే రద్దు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమాన్ని విస్మరించిందని, కార్మిక నిబంధనలను తుంగలో తొక్కిందన్నారు. రాబోయే రోజుల్లో అన్ని కార్మిక సంఘాలను ఐక్యం చేసి బీజేపీ ప్రభుత్వంపై పెద్దఎత్తున పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు నర్సింహులు, అంజయ్య, షబ్బీర్, నర్సింహులు పాల్గొన్నారు.

## గురుకులాలకు సొంత భవనాలు నిర్మించండి

**చేవెళ్ల, నవంబర్ 22, ప్రభాతవార్త :** చేవెళ్ల నియోజకవర్గంలోని గురుకుల పాఠశాలలకు తక్షణమే సొంత భవనాలు నిర్మించాలని భాజపా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంతరెడ్డి డిమాండ్ చేశారు. 2016లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలను ప్రభుత్వం ప్రారంభించినప్పటికీ, ఇప్పటికీ వీటికి పక్కా భవనాలు నిర్మించక అద్దె భవనాల్లోనే నిర్వహిస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాల్లో గురుకులాలకు సొంత భవనాలు నిర్మించిన ప్రభుత్వం, చేవెళ్లలో మాత్రం నిరక్ష ్యం వహించడం ఆశ్చర్యకరమని అనంతరెడ్డి ప్రశ్నించారు. అద్దె భవనాల్లో కనీస విద్యా-వసతి సౌకర్యాలు లేక పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గురుకులాల అభివృద్ధిపై ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, సొంత భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చీర శ్రీనివాస్ పెద్దోళ్ల మహేందర్ పత్తి సత్యనారాయణ బండారి చంద్రశేఖర్ రెడ్డి అల్లాడ అభిశేఖర్ రెడ్డి.

# కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

**కేశంపేట నవంబరు 22 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం హయామంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని కిసాన్ సెల్ కేశంపేట మండల అధ్యక్షుడు కోడూరు రాములు అన్నారు. శనివారం కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అంగన్వాడీ భవన నిర్మాణానికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులతో కలిసి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ గతంలో 10 సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామాలలో ఎక్కడ కూడా అభివృద్ధి జరగలేదని బిఆర్ఎస్ ప్రభుత్వం సమస్యలు తప్ప సాధించింది ఏదీ లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అనతి కాలంలోనే ఎక్కడ చూసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, రేషన్ కార్డులు, గ్రామాలలో అంగన్వాడి భవనాల



ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

నిర్మాణ పనులలో దూసుకుపోతుందని ఆయన అన్నారు. కాకునూరు గ్రామానికి మంజూరైన అంగన్వాడి భవన నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 8 లక్షలు ఎఫ్డిఎఫ్ నిధుల నుండి 4 లక్షలు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. అంగన్వాడి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు, నిధులు వచ్చేందుకు కృషిచేసిన గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ నర్సింగ్ రావు, పంచాయతీ కార్యదర్శి ధనుంజయ, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కోడూరు శ్రీశైలం, గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ తైద పర్వతాలు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సింగిడి మల్లారెడ్డి, కోడూరు నర్సింలు, కోరే నారాయణ, గోపని భీమయ్య, ఎండి ఆస్మా బేగం, కర్రోల శివశంకర్, పంది లింగం స్వేరో, జట్టూరి జైపాల్ రెడ్డి, ఎల్లయ్య, కర్రెల నాగయ్య, డోల్ రాజు, గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లకోసం పోరాటం ఆగకూడదు

**షాబాద్, నవంబరు 22, ప్రభాతవార్త :** బహుజనులు ఒకడు ఇస్తే తీసుకోవడం కాదు, రాజ్యాంగబద్ధంగా మనది మనం సాధించుకున్నప్పుడే ఆత్మగౌరవం ఉంటుందని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్, బీసీ 42 శాతం రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవిలు అన్నారు. షాబాద్ మండల కేంద్రంలో బీసీ 42 శాతం రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారంతో 42వ రోజు చేరుకున్నాయి. ఈ రిలే నిరాహార దీక్షలకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్, బీసీ 42 శాతం రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవి, దేశంలో ఆంజనేయులు, రాకేష్, రవీందర్ తదితరులు దీక్షలో కూర్చొని సంఘీభావం తెలిపారు. అంతకుముందు షాబాద్ చౌరస్తాలోని పూలే, అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్వతంత్రం వచ్చి సుమారు 100 కావస్తున్న చదువు, ఉద్యోగాల కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు పోరాటాలు చేయడం బాధాకరంగా ఉందన్నారు. నాటి నుండి నేటి వరకు అగ్రవర్గాల ఆధిపత్యంతో బహుజనులు అనగారి పోయారన్నారు. నాడు పండుగ సాయన్న మాదిగ బిడ్డ తుప్పలయ్య తీసుకొని రెడ్ల ఆధిపత్యం పై పోరాటం చేసినట్లు గుర్తు చేశారు. ఇప్పుడు షాబాద్ లో అదే పోరాటం మొదలైందని, ఇది రాష్ట్రానికి, దేశానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది అన్నారు. మన బహుజనుల తలరాత రాసేది పార్లమెంట్ అయితే అందులో ప్రాతినిత్యం వహించేది మొత్తం రెడ్డి లే అన్నారు. ఇక్కడ పార్లమెంటులో ప్రాతినిత్యం వహిస్తున్నది కొండ విశ్వేశ్వర్ రెడ్డి అని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకటెనన్నారు. రెడ్లకు మాత్రమే పాలించే శక్తి ఉందని బహాటంగా చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు చేస్తున్నది అదేనని విమర్శించారు. బిజెపి, బీఆర్ఎస్, కాంగ్రెస్, పార్టీలన్నీ బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ లకు యాంటీ గ్రూపు గా పని చేస్తున్నాయని తెలిపారు.

ఆ మూడు అగ్రవర్ణ పార్టీలు రిజర్వేషన్లు రాకుం డా అడ్డుకుంటున్నాయని, తమ విముక్తి కోసం ఉద్యమం, యుద్ధం చేయాల్సిందేనని పిలుపునిచ్చారు. బీసీలు నాయకత్వం వహించేలా ముందుకు రావాలని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు రాజకీయాల్లోకి వచ్చి సింహాసనం పై కూర్చోవాలన్నారు. అప్పటివరకు విశ్రమించకుండా ఐక్యమత్యంతో పోరాటం చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీలకు రిజర్వేషన్ చేయాలనుకుంటే ఢిల్లీ వెళ్లి అఖిలపక్షంతో తీర్మానం పెట్టించాలన్నారు. కానీ ఇప్పటివరకు అలాంటి ప్రక్రియ జరగకపోవడం రేవంత్ రెడ్డి పక్షపాత ధోరణి అర్థమవుతుందని అన్నారు. ఐదు శాతం లేని అగ్రవర్గాలు, 50 శాతం ఉన్న బహుజనులకు టికెట్లు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. గ్రామపంచాయతీ ఎన్నికలు 42 శాతం రిజర్వేషన్ వచ్చేంతవరకు నిర్వహించకూడదన్నారు.

బహుజనులు రాజ్యాన్ని పాలించే వరకు ఈ ఉద్యమం ఇలాగే కొనసాగాలని, షాబాద్ లో ప్రారంభమైన ఈ పోరాటం రాష్ట్రంలో చైతన్యం తీసుకురావాలని అన్నా రు. రాష్ట్రంలో సుమారు 400 మండలాలు ఉన్నాయని ప్రతి మండలంలో ఇలాంటి దీక్షలు జరిగితే, అనుకున్న రిజర్వేషన్ దానంతట అదే వస్తుందని అన్నారు. షాబాద్ లో ప్రారంభమైన ఈ పోరాటం రాష్ట్రానికి స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి సభ్యులు తమ్మలి రవీందర్, జడల రాజేందర్ గౌడ్, మద్దూర్ పాండు, రాపోల్ నర్సింలు, చేవెళ్ల స్వామి, లంబడి రాము, శ్రీనివాస్ గౌడ్, కమ్మరి శ్రీనివాస్, రమేష్ యాదవ్, ఒగ్గురాజు, గడ్డం చంద్రయ్య, మద్దూరు పాండు, మాసయ్య, లింగం, కూర వెంకటయ్య, వెంకటేష్ గౌడ్, యాదగిరి చారి, శ్రీనివాస్, నవీన్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# రణభేరి మహాసభను విజయవంతం చేయాలి

**జిల్లా మాల మహానాడు అధ్యక్షులు మోహన్‌కృష్ణ**

**శామీర్‌పేట, నవంబరు 22, ప్రభాతవార్త :** నగరంలోని సరూర్‌నగర్ స్టేడియంలో 23న ఆదివారం మాలల రణభేరి మహాసభ జరుగుతుందని జిల్లా నుంచి పెద్ద ఎత్తున మాలలు పాల్గొని విజయవంతం చేయాలని మేడ్చల్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు మోహన్‌కృష్ణ కోరారు. శనివారం శామీర్‌పేట మండల కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్‌ను ఆవిష్కరించి మాలల రణభేరి మహాసభను విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మోహన్‌కృష్ణ మాట్లాడుతూ 2011 లెక్కల ప్రకారం సరైన డేటా లేకుండా రోస్టర్ పాయింట్లను చేసినటు వంటి కులాల వారీగ చేయటం సరైంది కాదని, మరొకసారి ప్రభుత్వం స్పందించి వాటిని ఉపసంహారించుకోవాలని, పున సమీక్షించి జిఓ 99సవరించి మాలలతో పాటు గ్రుపు 3లో ఉన్న మరో 25ఉపకులాలకు కూడ న్యాయం చేయాలని ఆయన కోరారు. నగరంలో ఆదివారం జరిగే మాలల రణభేరి మహాసభను మాలలు పెద్ద ఎత్తున పాల్గొని



శామీర్‌పేటలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాల మహానాడు అధ్యక్షులు మోహన్‌కృష్ణ తదితరులు

విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాల మహానాడు వజ్జల మురళి, నీరుడి బాలేశ్, భరత్, ప్రకాశ్, నరేశ్, వేణు, హేమంత్, అభి, సాయి నరేశ్, ఆంజనేయులు సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి

**ఎమ్మెల్యే మల్లారెడ్డి**

**మేడ్చల్, నవంబర్ 22, ప్రభాతవార్త:** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న 44వ జాతీయ రహదారి విస్తరణ, ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే మల్లారెడ్డి శనివారం పరిశీలించారు. రోడ్డు పనులు నిలిచిపోవడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెయిన్ రోడ్ పరిసరాలను పరిశీలించి రోడ్డు, ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అనంతరం మేడ్చల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సబి బ్యూటీ స్టూడియో, లీలా శ్రీ బోటిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు



మేడ్చల్‌లో రోడ్డు ఫ్లై ఓవన్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

భాస్కర్ యాదవ్, నాయకులు దయానంద్ యాదవ్, రాజ మల్లారెడ్డి, నవీన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, దర్శన్, నాగరాజు, శైలేందర్ పాల్గొన్నారు.

# నవజాత శిశువుల సంరక్షణపై అవగాహన

**షాద్‌నగర్, నవంబరు 22, ప్రభాతవార్త :** జాతీయ నవజాత శిశువుల సంరక్షణ వారం సందర్భంగా షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి విజయలక్ష్మి హాజరయ్యారు. నవజాత శిశువుల సంరక్షణపై అవగాహన కల్పించారు. నవజాత శిశువుల సంరక్షణలో వెచ్చదనం అందించడం, పొడిగా ఉంచడం సున్నితమైన స్పర్శ ఇవ్వడం సరైన నిద్ర పద్ధతులను అనుసరించడం శిశువును శుభ్రంగా ఉంచడం ప్రధాన్యం మన్నారు. తల్లితండ్రులు తమ బిడ్డతో బంధాన్ని ఏర్పరుచుకోవడానికి మరియు శిశువుకు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సహాయపడడానికి సరైన సంరక్షణ అవసరమని తెలియజేశారు. శిశువుల ఈ చలికాలంలో వెచ్చగా ఉంచాలని మరియు శిశువులకు సరైన దుస్తులు ధరింప చేయాలని, తద్వారా వారికి చలి వేయదని చెప్పారు. సున్నితమైన స్పర్శ శిశువును సున్నితంగా నిమ్మరడం లేదా కంగారు కేర్ (చర్మంతో చర్మాని అంటిపెట్టుకొని పెట్టుకోవడం) వంటి పద్ధతులు శిశువును ప్రశాంతంగా ఉంచడానికి మరియు వారి హృదయ స్పందన నియంతించడానికి సహాయపడుతారని తెలియచేశారు. శిశువు ఎల్లప్పుడూ వెనక్కి తిరిగి పడుకోబెట్టాలని ముఖ్యంగా నిద్రలో ఉన్నప్పుడు ముఖము మరియు తల తప్పకుండా చూసుకోవాలని తెలియజేశారు. శిశు శరీరాన్ని శుభ్రం చేయడానికి సాధా నీటిలో తడిపిన వెచ్చని గుడ్డను ఉపయోగించాలని, తేలిక పాటు సబ్బును ఉపయోగించినట్లయితే, అది చికాకు కలిగించకుండా చూసుకోండి అని చేతులు, కాళ్లు, చెవుల వెనక మరియు చంకల వంటి మడతలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలియజేశారు. శిశువు 24 గంటల నుండి 48 గంటల లోపు మలవిసర్జన చేయకపోతే శిశువుకు తగినంత పాలు అందడం లేదని అర్థం చేసుకోవాలి అని అప్పుడు వైద్యుడిని సంప్రదించాలని చెప్పారు. శిశువును పట్టుకున్నప్పుడు వేడి ద్రవాలు మరియు వేడి ఆహార పదార్థాలు తీసుకెళ్లడం ప్రమాదకరమని చెప్పారు. శిశువుకు పుట్టిన అరగంటలోపే తల్లి పాలు తాపించాలని, మరియు 6 నెలలకు వరకు



మాట్లాడుతున్న డాక్టర్ విజయలక్ష్మి

తప్పనిసరిగా తల్లిపాలే పట్టించాలని డాక్టర్ వి విజయలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఆసుపత్రి సూపరిండెంట్ విష్ణువర్ధన్, సివిల్ సర్జన్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ విజయలక్ష్మి , డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ, డాక్టర్ ఎం విజయకుమార్, డాక్టర్ సెమినా నస్రిన్, డాక్టర్ ఆంజనేయులు మరియు ఆస్పత్రి సిబ్బంది స్టాఫ్ నర్సులు మొదలగున్న వారు పాల్గొన్నారు.



సంతకాల సేకరణలో ఎమ్మెల్యే శంకర్

## ఓట్ చోర్-గద్ది చోడ్‌పై సంతకాల సేకరణ

**షాద్‌నగర్, నవంబర్ 22, ప్రభాతవార్త :** షాద్ నగర్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోలో ఓట్ చోర్ - గద్ది చోడ్.. ఈ కార్యక్రమంలో భాగంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అని మండలంఅధ్యక్షుడు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న దృశ్యం

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**షాద్‌నగర్, నవంబర్ 22, ప్రభాతవార్త :** ఉమ్మడి మహబూబ్ నగర్‌లో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి సిఫారసు ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ మరియు ఎల్ఓసి చెక్కులను పలు చోట్ల పంపిణీ చేశారు. కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామానికి చెందిన అమరచింత టెండుల్కర్ రెడ్డికి 2లక్షలు మరియు కడ్తాల్ మండలం రావిచెడ్ గ్రామానికి చెందిన అంబోజి పద్మమ్మ కు 3లక్షల ఎల్ఓసిలను మరియు షాద్ నగర్ వివేకనంద కాలనీకి చెందిన మంగలి యాదమ్మ,నెహ్రూ కాలనీకి చెందిన దివ్య మరియు ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామానికి చెందిన పోలమొని రమేష్ ,గౌనికాడి స్వరూప మరియు దొడ్డి గడ్డ తండా కు చెందిన నేనావత్ హన్యా,చౌదర్ గూడ మండలం లచ్చంపేట గ్రామానికి చెందిన కావాలి నందిని,కొత్తూరు మండలానికి చెందిన కుమ్మరి యాదగిరి చారి మరియు కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన రాగాపురం సత్యనారాయణ గౌడ్,రాగాపురం అలివేలమ్మ,దత్తాయపల్లి గ్రామానికి చెందిన తట్టేపల్లి నిఖిల్ తేజ,కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎరుపుల మల్లేష్,ఏక్లాస్కాన్ పేట్ గ్రామానికి చెందిన బాయికాని గోపాల్ నందిగామ మండల్ మొదల్ల గుడా గ్రామానికి చెందిన దారా మల్లయ్య,మజీద్ మామిడిపల్లికి చెందిన మహమ్మద్ నిజాముద్దీన్ లకు మంజూరైన మొత్తం 10,39,000/ విలువగల ఎల్ఓసి మరియు సియంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యాలయం షాద్ నగర్ లో లబ్ధిదారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కాట్న రవీందర్,మాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి,పాపిరెడ్డి గూడా మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి,కొండారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ శేఖర్ పంతులు,జిల్లేడు మాజీ సర్పంచ్ బాబురావు,తొమిది రేకుల మాజీ సర్పంచ్ బాల్ రాజ్ గౌడ్, ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు,మొదల్లగూడ మాజీ సర్పంచ్ ఉమా ప్రవీణ్ రెడ్డి, పాపిరెడ్డిగూడ మాజీ ఎంపిటిసి రాంచందర్, మాజీ సర్పంచ్ హరి నాయాక్,మొగిలిగిద్ద మాజీ ఎంపిటిసి రాధ క్రిష్ణ, మాజీ కౌన్సిలర్ పిల్లి శారదా శేఖర్, దతాయి పల్లి నాయకులు యాదయ్య బీఆర్ఎస్ నాయకులు బీమారం రాఘవేందర్ గౌడ్ హనుమంతు,బాలరాజ్,బిలాల్ రమేష్ గౌడ్,అన్వారీ రాజు,లింగం,దినేష్, మధు,శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు చేయూత

**చేవెళ్ల, నవంబర్ 22, ప్రభాతవార్త :** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా , కౌకుంట్ల గ్రామంలో స్థానిక నాయకులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ పట్లోల్ల కృష్ణారెడ్డి గారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామాన్ని నిత్యం పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుధ్య కార్మికులకు, బెడ్ షీట్లను (దుప్పట్లను) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీసీఎంస్ మాజీ చైర్మన్ కృష్ణ రెడ్డి మాట్లాడుతూ.. "మానవ సేవయే మాధవ సేవ" అన్న సత్యసాయి బాబా గారి సూక్తిని స్ఫూర్తిగా తీసుకుని ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. గ్రామ ఆరోగ్యానికి, పరిశుభ్రతకు కష్టపడుతున్న పారిశుధ్య కార్మికులకు అండగా ఉండటం మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీరాంజనేయ స్వామి ఆలయంలో పూజలు

**నందిగామ నవంబర్ 22 ప్రభాతవార్త :** నందిగామ మండలం సిడితండా గ్రామపంచాయతీ పరిధిలోని తాటిగడ్డతండాకు చెందిన ఆయ్యప్ప స్వాములు శనివారం గట్టుపల్లి వీరాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు చేశారు. ఈ పూజ కార్యక్రమంలో గురుస్వామి జెటావత్



రాజునాయక్, లక్ష్మణ్ నాయక్,హనుమంతు, గోవింద్ నాయక్,శ్రీను నాయక్ తదితరులు ఉన్నారు.



సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న మేడ్చల్ ఇంచార్జ్ వజ్రేశ్‌యాదవ్

## సిఎం సహాయనిధితో పేదలకు చేయూత

**ఘట్‌కేసర్, నవంబరు 22, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు వరం లాంటిదని మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్‌కు చెందిన పైళ్ల సుజాత ప్రతాపరెడ్డికి శనివారం ఆయన సీఎం ఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.60,000ల చెక్కును అందజేశారు. సుజాత అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా బిల్లు అధికం కావడంతో ఆర్థిక సాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి ధరఖాస్తు చేసుకున్నది. ఈమేరకు రూ.60 వేలు మంజూరు కావడంతో మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్‌యాదవ్ చేతుల మీదుగా సుజాతకు సీఎం ఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈసందర్భంగా వజ్రేశ్‌యాదవ్‌ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, ఘణాపూర్ మాజీ ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, ఘట్‌కేసర్ మున్సిపల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డిలు పాల్గొన్నారు.



హనుమాన్‌ను సన్మానిస్తున్న బిజెపి మున్సిపల్ నాయకులు

## బిజెపి కార్యదర్శి హనుమాన్‌కు అభినందన

**ఘట్‌కేసర్, నవంబర్ 22, ప్రభాతవార్త:** మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి కార్యదర్శిగా నియమితులైన విప్పర్ల హనుమాన్‌ను మున్సిపల్ నాయకులు సన్మానించారు. ఘట్‌కేసర్ బాలాజీనగర్‌కు చెందిన హనుమాన్‌ను జిల్లా కార్యదర్శిగా నియమించడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్ మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్‌ను ఆయన నివాసం వద్ద శాలువాలు కప్పి సన్మానించారు. గతంలో మున్సిపల్ అధ్యక్షులుగా హనుమాన్ పనిచేసి పార్టీ పటిష్టత కోసం కృషి చేయడంతో జిల్లా కార్యవర్గంలో స్థానం కల్పించారని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షులు పడిగెం వీరేశం, రామతీర్థ, ప్రధానకార్యదర్శులు చెల్లక శ్రీధర్, మంగు రాధిక, కార్యదర్శి మడిపడిగె అంజయ్య, మహిళామోర్చ అధ్యక్షురాలు మాధవి, యువమోర్చ అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి సురేంద్ర, సీనియర్ నాయకులు ఎదుగని శ్రీరాములు, పల్లె మధుసూధన్‌గౌడ్, సోమసాని రమేశ్‌పెరిక, సార చిన్న శ్రీనివాస్‌గౌడ్, మంగు శ్రీనివాస్‌రావు, శోభన్‌బాబు, దేశం అభిమన్యగౌడ్, కట్ట మధుసూధన్‌రెడ్డి, గడీల శశికాంత్‌రెడ్డి, మోటె మధుసూధన్, బూత్ అధ్యక్షులు కిరణ్, హర్షలు పాల్గొన్నారు.



అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

## అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం

**షాద్‌నగర్, నవంబర్ 22, ప్రభాతవార్త :** షాద్ నగర్ మున్సిపాలిటీ చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలలో అయ్యప్ప స్వాములకు మొదటి రోజు వీర్ల పల్లి గ్రామనికి చెందిన శివ కుమార్ నిర్వహించిన అన్నదానం కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై అన్నదానం ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి యేటా దాతలు ముందుకు వచ్చి అయ్యప్పలకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. అంతుకుముందు ఆంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వన్నాడా ప్రకాష్ గౌడ్, గునెల్లి రమేష్ స్వామి, శ్రీశైలం గౌడ్, సికెర రమేష్ స్వామి, బాల్ రెడ్డి స్వామి, రాయికల్ శ్రీనివాస్, వినోద్ స్వామి, ప్యాటా విశ్వేష్ స్వామి, అక్షి త్ స్వామి, రోహిత్ గౌడ్, సింగపాగ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## దత్తపీఠంలో అయ్యప్ప నామస్మరణ హోరు

**చేవెళ్ల, నవంబర్ 22, ప్రభాతవార్త :** చేవెళ్ల మున్సిపల్ పరిధి దామరగిద్ద వార్డులోని దత్తపీఠం క్షేత్రంలో శనివారం చేవెళ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మిట్ట వెంకట్ రంగారెడ్డి ఆధ్వర్యంలో పాండు గురు స్వామి కరకమలములచే అయ్యప్ప మహపడిపూజ కన్నుల పండువగా జరిగింది. స్వామియే శరణం అయ్యప్ప.. శరణం శరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో దత్తాపీఠ క్షేత్రం మార్మోగింది.

గణపతి పూజ, అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి 18 పడి మెట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజశేఖర్ భజన బృందంచే భక్తి గీతాలు ఆలపించారు. అయ్యప్ప స్వామి పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ అయ్యప్ప స్వామిని కీర్తిస్తూ మహా పడిపూజ జరిపి పడిని కాల్చారు. అనంతరం భక్తులు, స్వాములకు, ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి, యువ నాయకులు డాక్టర్. మల్గారి వైభవ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బ్యాగరి రాములు, చేవెళ్ల అయ్యప్ప సన్నిధాన స్వాములు, భక్తులు పాల్గొన్నారు.



నూతన కమిటీ సభ్యుల్ని సన్మానిస్తున్న నాయకులు

## బిసి జెఎసి నూతన కమిటీ ఎన్నిక

**వికారాబాద్, నవంబర్ 22, ప్రభాతవార్త :** బీసీ కుల సంఘాల జేఏసీ జిల్లా నూతన కమిటీని శనివారం పట్టణంలోని క్లబ్ ఫంక్షన్ హాల్‌లో ఎన్నుకోవడం జరిగింది. వికారాబాద్ జిల్లా బిసి కుల సంఘాల జేఏసీ కార్యాచరణ కమిటీ చైర్మన్ గా గుడిసె లక్ష్మణ్, కన్వీనర్ గా కే.యాదగిరి యాదవ్‌లను ఎన్నుకున్నారు. వికారాబాద్ టౌన్ పట్టణ కమిటీ అధ్యక్షులుగా బిఆర్ శేఖర్, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ గౌడ్. ఉపాధ్యక్షులుగా టీ విట్టల్, ఉమా శేఖర్. కార్యదర్శిగా విజయప్ప.కార్యదర్శిగా నారాయణ. కార్యనిర్వాకక కార్యదర్శులుగా కోడి లక్ష్మణ్. వెంకటేష్, సలహాదారులుగా. రమేష్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్, ఎల్లయ్య ముదిరాజ్,కార్యవర్గ సభ్యులుగా బీసీ కుల సంఘాల నాయకుల ఎ న్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్య మౌలిక వసతుల బోర్డు మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్‌పటేల్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సురేష్, మాజీ ఎంపీపీ నర్సింలు ముదిరాజ్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్, మాజీ సర్పంచులు శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు, వెంకటదాస్ మాజీ ఎంపిటిసి అంజయ్య, మాజీ కౌన్సిలర్లు బిఆర్ శేఖర్ రమేష్ గౌడ్. బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు శంకర్ యాదవ్, కుల సంఘాల నాయకులు సత్యనారాయణ రమేష్ రాంగోపాల్ యాదవ్, బీరప్ప, సిహెచ్ ఎల్లయ్య, బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మాసయ్య గౌడ్ మరణం పార్టీకి తీరనిలోటు

**కొందుర్గు నవంబర్ 22 ప్రభాతవార్త :** మాజీ మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయిన చిలుకూరు మాసయ్య గౌడ్ మరణము పార్టీకి, గ్రామస్తులకు తీరని లోటని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం నాడు ఆయన మండల పరిధిలోని వెంకిర్యాల గ్రామ శివారులో గత సోమవారం తన వ్యవసాయ పొలం నుండి ఇంటికి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన మాసయ్య గౌడ్ ఇంటికి వెళ్లి ఆయన కు టుంబ సభ్యులను పరామర్శించి ,ధైర్యం చెప్పారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండి ఎన్నో సేవలు అందిస్తున్న మాసయ్య గౌడ్ రోడ్ ప్రదమాదంలో మరణించడం ఎంతో బాధాకర మని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి తో పాటు నాయకులు కావలి యాదయ్య రాములు గౌడ్, కే.కే కృష్ణ, చంద్రశేఖర్ నరేందర్ లింగం గౌడ్, పురుషోత్తం రెడ్డి గోవర్ధన్ గౌడ్, మల్లేష్ గౌడు తో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పోస్టాఫీసులో ఆధార్ నమోదు చేస్తున్న దృశ్యం

## కొడంగల్ పోస్టాఫీసులో ఆధార్ సేవలు ప్రారంభం

**కొడంగల్,నవంబర్ 22ప్రభాతవార్త :** కొడంగల్ పోస్టు ఆఫీసులో ఆధార్ సేవలు ప్రారంభమైయ్యాఇ,తపాల కేంద్రంలో ఆధార్ నమోదు,అప్‌డేట్ తదితర సేవలను అందించడం ద్వారా ప్రజలకు సమయం,ఖర్చు రెండు ఆదా అవుతుందని మహబుబ్‌నగర్ డివిజన్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.పేరు,పుట్టిన తేది,చిరునామాలో తప్పుడు ఉంటే పాన్ కార్డ్,పదవ తరగతి మెమో,రెసిడెన్షియల్ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.అయితే మొత్తం పేరు మార్చడం కుదరదని స్పష్టం చేశారు.



## ప్రభుత్వ బడిపిల్లలకు బ్యాగులు పంపిణి

**మొయినాబాద్, నవంబర్ 22, ప్రభాతవార్త :** మా ఊరి పాఠశాలకు ఎల్లప్పుడు నా శక్తి కి మించి అండగా ఉంటానన్ని మొయినాబాద్ మున్సిపాలిటి సురంగల్‌కు చెందిన మ్యాకల మల్లేష్ అన్నారు, సురంగల్‌లోని ప్రభుత్వ బడిపిల్లలకు తన సోంత నిధులతో 50 బ్యాగులను పంపిణి కార్యాక్రమాన్ని చేప్పట్టారు, ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిదిగా చేవెళ్ల మాజి ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, బిజెపి రాష్ట్ర నాయకులు చన్‌వెల్లి ప్రభాకర్ రెడ్డి, హజరయ్యారు, శనివారం సురంగల్ గ్రామంలో తన పుట్టిన రోజు సందర్బంగా ఈ కార్యాక్రమం చేశారు, ఈ సందర్బంగా మాజి ఎమ్మెల్యే రత్నం మాట్లాడుతూ ప్రతి ఏటా తన పుట్టినరోజునాడు అందరిలాగా ఆర్బాటాలు చేస్తు డబ్బును వృదాచేయకుండా ప్రతి ఏటా ప్రభుత్వ బడిలో చదువుకునే పేద పిల్లలకు ఏదో ఇక రూపంగా తనవంతు బాధ్యత నిర్వహిస్తున్నాడని, ఈ తరం యువకుల్లో మల్లేష్‌ను చూస్తుంటే ఎంతో ముచ్చటవేస్తుందని కొనియాడారు, ప్రతి ఒక్క యువత మల్లేష్‌లా ఆలోచించాలని పుట్టిన ఊరును, కన్నవారిని, చదువుచెప్పిన గురువులను మర్చిపోకూడదన్నారు, బడిపిల్లలతో మాట్లాడుతూ గోప్పచదువులు చదివి, కన్నవారికి, గురువులకు పాఠశాలకు గోప్ప పేరుతీసుకురావాలన్నారు, ఇంకా మీకు ఎలాంటి అవసరమున్నా మీకు సహాయం చేసేందుకు మల్లేష్ ముందుంటారాన్నరు, ఈ కార్యాక్రమంలో బిజెపి నాయకులు గుమ్మాల సీతారామ్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జనరల్‌సెక్రెటరి ప్రశాంత్ గౌడ్, మేకల మైసయ్య, అవుసుల భాస్కర్‌చారి, ఈగ వినాయకరెడ్డి, ప్రశాంత్ రెడ్డి, విజయ్, పాండు, వినోద్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జహీర్, తధితరులు పాల్గొన్నారు,

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలి

**సైఫాబాద్, నవంబరు 22 ప్రభాతవార్త:** పార్టీపరంగా కాకుండా చట్టబద్దంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని రాష్ట్ర పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగొని బాల్‌రాజ్‌గౌడ్, ఫ్రంట్ కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా బిసిల ఉద్యమాలు చేపడతారని వారు హెచ్చరించారు. ఫ్రంట్, 42 శాతం బిసిల రిజర్వేషన్‌ల సాధన సమితి ఆధ్వర్యంలో ఆనేక మంది బిసిలు శనివారం గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద ధర్నా నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. వచ్చే పార్లమెం ట్ సమావేశాల్లో బిసి బిల్లును ప్రవేశపెట్టెందుకు సిఎం రేవం త్‌రెడ్డి చిత్తశుద్దితో కృషి చేయాలని, అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్ళాలని వారు డిమాండ్ చేశారు. బిసిల రిజర్వేషన్‌ల సాధన కోసం అన్ని పార్టీలలోని బిసిలు ఆయా పార్టీలపై తీవ్రం గా వత్తిడీ చేయాలని, అవసరమైతే పదవులకు రాజీనామాలు చేసి ఉద్యమంలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని ఎఐసిసి నేత రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి, మహేష్‌కుమార్‌గౌడ్, పొన్నం ప్రభాకర్ తదితరులు హామీ ఇచ్చి రెండేళ్ళు గడిచిందని, కాని అమలు చేయకుండా గ్రామపంచాయితీ ఎన్నికలు పాత పద్దతితో నిర్వ హిస్తామని ప్రకటించడం దారుణమన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మొండి వైఖరితో ఎన్నికలకు వెళితే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని వారు హెచ్చరించారు.

# పార్టీ కార్యకర్తలకు అన్ని రకాల సహకారం అందిస్తా

### మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్, నవంబర్ 22, ప్రభాతవార్త :** గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడి ఇటీవల ఆసుపత్రి నుండి కోలుకుని ఇంటికి వచ్చిన మేడ్చల్ మున్సిపల్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భద్రారెడ్డిని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి శనివారం ఆయన నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా భద్రారెడ్డి ఆరోగ్య స్థితి, చికిత్స వివరాలను కుటుంబ సభ్యుల నుండి తెలుసుకుని పూర్తిస్థాయి ఆరోగ్యం త్వరగా కలగాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజల కోసం, ఉద్యమం కోసం, గ్రామాల అభివృద్ధి కోసం నిస్వార్థంగా పనిచేశారని అన్నారు. అలాంటి నాయకులు అనారోగ్యానికి గురైనా, ఏ విధమైన ఇబ్బందులు ఎదురైనా, వారి పక్కన నిలబడటం మా నైతిక బాధ్యత అని, భద్రారెడ్డి ఎప్పుడూ ప్రజల్లో ఉండే నాయకుడని, ఆయన కష్టపడే తత్వం అందరికీ తెలిసిందేనని అన్నారు. ఆరోగ్యంగా తిరిగి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యకర్తల కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఎవరికి ఏ సమస్య వచ్చినా, ముఖ్యంగా ఆరోగ్య విషయంలో, ప్రభుత్వం ఇవ్వాల్సిన సహాయం అయినా, నేను వ్యక్తిగతంగా చేయాల్సిన



మేడ్చల్‌లో మున్సిపల్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భద్రారెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

సహాయం అయినా, వెనుకాడకుండా పూర్తిగా అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, నాయకులు రాజ మల్లారెడ్డి, దయానంద్ యాదవ్, దర్శన్, శైలేందర్, పాండు గుప్త, నవీన్ రెడ్డి, నాగరాజు, రఘు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే స్వీయ పరిపాలకులై..

**మోమిన్‌పేట్, నవంబరు 22, ప్రభాతవార్త :** విద్యార్థులే ఉపాధ్యాయుల, విద్యాశాఖ అధికారుల పాత్ర పోషించి అందరిని ఆకట్టుకున్నారు. శనివారం మండలంలోని వెల్చాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతులు నిర్వహించారు. పాఠాలు బోధించారు. అదేవిధంగా విద్యాశాఖ మంత్రిగా కే.దుర్గా, ఆర్ జేడిగా సంపత్, కలెక్టర్‌గా భానుప్రియ, డీఈవోగా సమీర్, డిప్యూటీ డీఈవోగా కల్పన, ఎంఇఓగా నవదీప్, ప్రధానోపాధ్యాయులుగా హేమంత్ పరిపాలన విధివిధానాలపై దిశానిర్దేశం చేశారు. చిన్నారులు ఎంతో చైతన్యంతో పరిపాలనా వ్యవస్థ తీరు తెన్నులను కళ్లకుకట్టినట్టు ప్రదర్శించటం అభినందనీయమని పాఠశాల ఉపాధ్యాయ బృందం



స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

హర్షం వ్యక్తం చేసింది. ప్రధానోఉపాధ్యాయులు మల్లేశం మాట్లాడుతు విద్యార్థులంతా ఇంతే శ్రద్ధగా చదువుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగి తమ తల్లిదండ్రుల ఆశయాల ఎ అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు.. బిసి సంఘాలు అసంతృప్తి

**వికారాబాద్, జిల్లా ప్రతినిధి :** పాత విధానం ప్రకారమే రిజర్వేష న్లు అమలు చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించ న్నారు. 2019లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో 26 శాతం బీసీలకు కేటాయించనున్నారు. మిగిలిన 24 శాతంలో ఎస్‌సి, ఎస్‌టీ లకు అమలు చేయ నున్నారు. పంచాయతీ ఎన్నికల్లో పార్టీల గుర్తులు ఉండనందున అధికార కాంగ్రెస్ కొంత ఊపిరి పీల్చుకుంటుంది. అదే మండల్, జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహిస్తే ఫలితాలు మరోలా ఉంటాయని భావిస్తున్నారు. పార్టీ పరంగా మాత్రమే బీసీలకు 50 శాతం టికెట్లు ఇవ్వవచ్చు. రాజ్యాంగ పరంగా ఇవ్వలేని పరిస్థితిలో అధికార పార్టీ కొట్టు మిట్టాడుతోంది. ప్రభుత్వం అ నుసరిస్తున్న తీరుపై బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నేత కందుకూరు రాజ్ కుమార్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తమిళనాడు మాదిరిగా రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు

## కేంద్రం నిర్ణయాలను వ్యతిరేకిస్తూ సిఐటియు నిరసనలు

**శామీర్‌పేట, నవంబరు 22, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం 29లేబర్ చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయటానికి నోటిఫికేషన్ జారీ చేయటాన్ని నిరసిస్తూ సిఐటియు నాయకులు, కార్మికులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం శామీర్‌పేట మండలం అలియాబాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు నాయకులు, కార్మికులు పాల్గొని ఆందోళన వ్యక్తం చేసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నిర్ణయాన్ని అన్ని కార్మిక సంఘాలు కూడ వ్యతిరేకిస్తున్నట్లు, వెంటనే రద్దు చేసిన లేబర్ చట్టాలను అమలు చేయాలని, 4కోడ్‌లను తీసుక రావటం బాధాకరమన్నారు. దీన్ని అన్ని కార్మిక వర్గాలు వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల సిఐటియు కన్వీనర్ ఎం.కిష్టప్ప, వై.ఎల్లయ్య, కార్మికులు సత్యనారాయణ, బిక్షపతి, లక్ష్మి, పలువురు కార్మికులు పాల్గొన్నారు.



శామీర్‌పేటలో కార్మికులు ఐఎఫ్‌టియు నాయకులు, కార్మికులు నిరసన తెలుపుతున్న దృశ్యం

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక కోడ్‌లను నిరసిస్తూ తెలంగాణ కార్మిక గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులు ఆ కోడ్‌ల పత్రాలను కాల్చివేసి నిరసనలు తెలిపారు. శనివారం శామీర్ పేట మున్సిపల్ వార్డు ఆఫీస్ వద్ద ఐఎఫ్‌టియు నాయకులు,కార్మికులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాన పనికి సమాన వేతనం లేక కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో ఉంటున్నారని, కార్మికులపై అధిక శ్రమ మోపే ప్రయత్నాలు చేయటం దారుణమని, భవిషత్‌లో నిరహారదీక్షలు చేస్తామన్నారు. రాష్ట్ర ఐఎఫ్‌టియు నాయకులు పి.శివబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌ల సూచనలతో కార్మికులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్మికులు జి.నాగరాజు, ఎస్.శ్యామ్, స్వామి, పోచయ్య, కమలమ్మ, సుగుణ, భారతి, యాదమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

**పెద్దేముల్, నవంబరు 22, ప్రభాతవార్త:** మహిళా సాధికారత ప్రజాప్రభుత్వ లక్ష్యమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. ఇందిరా మహిళాశక్తి కార్యక్రమంలో భాగంగా శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళా సంక్షేమమే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. అందుకు మహిళలకు ఇందిరమ్మ చీరలు, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్‌తదితర పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ది చెందెందుకు రుణాలను కూడా ఇప్పించడం జరిగిందని అన్నారు. అనంతరం కోటపల్లి మండలానికి చెందిన లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, శాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి, పీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, కోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ అంజయ్య, వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ, తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్, యంపిడిఓ రతన్‌సింగ్, ఎపిఎం శివయ్య, టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ యండి.రియాజ్, జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యాక్షులు ఎల్లారెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సిములు, మండల పార్టీ అధ్యక్షుడు కొండపురం గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్ కుమార్ గుప్తా, యువనాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు జితేందర్‌రెడ్డి, ఉప్పరి మల్లేశం, కోహీర్ రవిశంకర్, డివై నర్సిములు, సుమిత్ర బాయి, కోటపల్లి బందెన్న, విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

# పండుగవాతావరణంలో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం

**కీసర, నవంబరు 22, ప్రభాతవార్త :** పేద కుటుంబాలకు వరంగా ఇందిరమ్మ ఇళ్లను భావిస్తున్నట్లు, ప్రజా ప్రభుత్వం పేదలకు గృహ కలను నిజం చేస్తున్నట్లు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. శనివారం కీసర గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయనతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్షలాది పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి నిర్మాణాలు పూర్తి చేయటం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పొందిన వారికి దశల వారీగ 5లక్షల రూపాయలు అందిస్తుందని, పేదలు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకుంటున్నారని, నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకం పేద కుటుంబాల్లో ఆశ, ఆత్మవిశ్వాసం,భద్రత ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు

## రోగుల సహాయకులకు అసద్,అన్వర్ ట్రస్ట్ అన్నదానం

**గన్‌ఫౌండ్రి, నవంబర్ 22 ప్రభాతవార్త:** అసద్, అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్యం కోసం పేద రోగులకు ఉచితంగా అన్నదానం చేశారు.ఎం.ఎన్.జె క్యా న్సర్ ఆసుపత్రి ఆవరణలో సుమారు 400 మంది పేద రోగులకు ట్రస్ట్ చైర్మన్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. ఎం.ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలనుంచి పేద రోగులకు ప్రతినెల మూడు వారాలపాటు అన్నదానం చేయడం,ముఖ్యంగా ముజీబ్ తల్లిదండ్రుల పేరిట అన్నదానం చేయడం పట్ల సంతోషదాయకమన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్,టిఎన్‌జిఓ అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,ఇ.ఎన్.టి ఆసుపత్రి అధ్యక్షులు రాజు,ఎం.ఎన్.జె క్యాన్సర్ అధ్యక్షులు బి.శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయంలో సదుపాయాలు కల్పిస్తాం

**బేగంపేట నవంబరు 22,ప్రభాతవార్త**

దేవాలయ పవిత్రత కాపాడుతూ అవసరమైన సదుపా యాలను అభివృద్ధి చేస్తామని, దేవాలయ అభివృద్ధి సక్రమంగా, పారదర్శకంగా జరిగేలా కృషి చేస్తామని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోట నీలిమలు అన్నారు.శనివారం బేగంపేట పరిధిలోని ప్రకాశంనగర్ శ్రీరామలింగేశ్వర దేవాలయ అభివృద్ధి, పునర్నిర్మాణంపై ఆరోగ్య,వైద్య ,కుటుంబ సంక్షేమ,సైన్స్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజ నర్సింహ ఇటీవల ఆలయాన్ని సందర్శించారు.కార్తీక మాసం పూజలు చేసారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ సీని యర్‌నాయకులు,శ్రీభూలక్ష్మమ్మ ఆలయ నిర్మాణ దాత విశాల్ సుధాం,ఆలయ ప్రధాన అర్చకుడు మఠం సదాశి వుడు,స్థానికులు ఆలయ అభివృద్ధికి సహాయ సహకా రాలు అందించాలని మంత్రిని కోరారు.ఈ నేపధ్యంలో ఆయన ఆదేశాల మేరకు శనివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో బండి రమేష్ ,సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డా. కోట నీలిమలు ఆలయాన్ని సందర్శించి స్థానికులు ,భక్తు లతో చర్చించారు.ఆలయం సుమారు 4200చదరపు గజాల విస్తీర్ణం లో ఉంది.ఈ దేవాలయం పునర్నిర్మా ణం,అభివృద్ధి విషయాలపై స్థానికులు,భక్తులతో చర్చించారు.వారి అభిప్రాయాలు తెల్సుకున్నారు. దేవాలయం లో కమ్యూనిటీ హాలు, షట్టర్లు నిర్మించడం ద్వారా దేవా లయాన్ని స్వయం సమృద్ధిగా మార్చే మార్గాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. కార్యక్రమంలో శ్రీభూలక్ష్మమ్మ ఆలయ నిర్మాణ దాత,కాంగ్రెస్ నాయకులు విశాల్ సు ధాం,చంద్రమోహన్, కాంగ్రెస్ నాయకులు గౌరపల్లి రమేష్, రామగళ్ల రమాదేవి, నర్సింగ్‌రావు, వెంకటరావు, పర్వేజ్,అరుణ్, ఆలీ రాఘవ, గణేష్, చిరంజీవి, కృష్ణ, రావు,లక్ష్మీ,సునీత, శేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు మఠం సదాశివుడు, స్థానికులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**దుండిగల్, నవంబర్ 22, ప్రభాతవార్త**

ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కాంగ్రెస్ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ హాస్పిటల్ వైద్య బృందంచే శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్‌పల్లి డబుల్ బెడ్ రూమ్ సమీపంలో ఉచిత వైద్య శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం కాంగ్రెస్ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ శిబిరంలో దాదాపుగా 350 మందికి పైగా పలు వైద్య పరీక్షలు నిర్వహించి వారి చేతుల మీదుగా ఉచిత మందులను పంపిణీ చేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవ లందించే లక్ష్యంగా ఆయన పనిచేస్తున్నట్లు తెలిపారు. నేటి సమాజానికి మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ హాస్పిటల్ లాంటి సంస్థలు ఎంతో ఉపయోగకరమని సూచించారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్, ఏ ఆర్ సాదు యాదవ్ ,వేణు, బండ నరసింహ, రంగయ్య, రచ్చ నాయక్, కృష్ణవేణి బృందం నరసింహారెడ్డి, శ్రీశైలం యాదవ్, పృధ్వి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దేశ ఐక్యతకు స్ఫూర్తిదాయకం వందే మాతరం గీతం

**నందిగామ, నవంబర్ 22 ప్రభాతవార్త:** భారత స్వాతంత్రోద్యమంలో బకించంద్ర చటర్జీ రాసిన వందేమాతర గీతం జాతిని మేల్కొల్పి దేశానికి స్వాతంత్రము అందించి150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ ప్రజలందరికీ బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. శనివారం నందిగామ మండలం చేగూరు గ్రామంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశానుసారం వందేమాతర గీతం ప్రశస్తిని ముఖ్య ముఖ్య కూడల్లో నినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లె అశోక్ గౌడ్, మండల బిజెపి అధ్యక్షుడు వడ్ల అరవింద్ చారి, అన్నారం రాజు, మండల ఉపాధ్యక్షులు జంగయ్య బూత్ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్ సత్యం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి బడిఅవుతున్న సందర్భంగా నందిగామ మండల కేంద్రంలోని చేగూరు, నందిగామ ఉన్నత పాఠశాల లో మండల బీజేపీ అధ్యక్షులు వడ్ల అరవింద్ చారి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లే అశోక్ గౌడ్, అన్నారం రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ అనంతరం మంజూరు పత్రం అందజేస్తున్న చేస్తున్న నాయకులు

## ఇందిరమ్మ ఇళ్ల పనులకు భూమిపూజ

**దుద్యాల్, నవంబర్ 22, ప్రభాతవార్త:** పేదల సొంతింటి కళ కాంగ్రెస్‌తోనే సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుటి శేఖర్ పేర్కొన్నారు. శనివారం దుద్యాల్ లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి కొడంగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేర్గు వెంకటయ్య లతో కలిసి ముగ్గు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,నిరుపేద కుటుంబాలకు, ఆవాసం లేక ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తున్నమన్నారు. పేదలకు ఇండ్లు ఇవ్వడం అంటే ఒక కాంగ్రెస్తోనే సాధ్యం అవుతుందని అన్నారు. గతంలో పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడ మంజూరు చేయలేదన్నారు. లబ్దిదారులకు మంజూరుకు సంబందించిన ప్రొసిడింగ్స్ కాఫీని అందించారు. మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చాలా వేగంగా కొనసాగుతున్నాయని ఈ కార్యక్రమంలో నాయకులు సీతారాం, కృష్ణ, సత్యనారాయణ, శ్రీశైలం గౌడ్, ఖాజ, శివ చౌహాన్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

## కార్మికుల సంక్షేమాన్ని తుంగలో తొక్కారు

### సిపిఎం జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య

**దుద్యాల్, నవంబర్ 22, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు కార్మికుల హక్కుల ఎ హరించే విధంగా ఉన్నాయని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య అన్నారు. శనివారం దుద్యాలలో విలేకరులతో మాట్లాడారు. కార్మికుల నిబంధనల ఎ సంక్షేమాన్ని తుంగలో తొక్కి పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం 29 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడుల ఎ తీసుకొచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తుందని విమర్శించారు. కార్మికులు ఐక్య పోరాటానికి సన్నద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటయ్య, నవీన్, నరేష్, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కెడిపి, జేఏసీ నాయకులు

## 24న కొడంగల్ స్వచ్ఛంద బంద్‌ను జయప్రదం చేయాలి

**కొడంగల్, నవంబర్ 22 ప్రభాతవార్త :** ఈనెల 24న కొడంగల్ స్వచ్ఛంధ బంద్‌ను జయప్రదం చేయాలని కెడిపి,జేఏసీ కోకన్వీనర్ ఎర్రన్‌పల్లి శ్రీనివాస్, యు.రమేష్‌బాబు, ఎస్‌ఎం.గౌసన్,మాసాని వెంకటయ్యలు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో మెడికల్,వెటర్నరీ, నర్సింగ్, సమీకృత గురుకుల కాలేజీలు, సైనిక్, నవోదయ, ఫైర్‌స్టేషన్, ఏడీ, డీఈ కార్యాలయాలు పాఠశాలల భవన నిర్మాణాలన్నీ శంకుస్దాపన చేసిన స్థలంలోనే నిర్మించాలని ప్రధాన డిమాండ్‌లతో స్వచ్ఛంధంగా కొడంగల్ పట్టణం,గ్రామాలలో ప్రజలందరూ విద్యా సంస్దలు,వ్యాపార సంస్దలు బంద్‌లో పాల్గొని ఎక్కడికి అక్కడ రహదారులను దిగ్బందించి నిరసన తెలుపాలని పిలుపునిచ్చారు.విద్యా సంస్దలను వేరే ప్రాంతాలకు తరలించడాన్ని అసంతృప్తిని వ్యక్తం చేస్తు దీనికి నిరసనగా సోమవారం బందుకు పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు9 షాకీర్,శాంతికుమార్,కుప్పగిరి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## రేపు మంబాపూర్‌లో బిజెపి జెండా ఆవిష్కరణ

**పెద్దేముల్, నవంబరు 22, ప్రభాతవార్త:** ఈ నెల 24నపెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలో చెవెళ్ళ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యవర్గసభ్యులు సందీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి బిజెపి అభిమానులు, పార్టీ శ్రేణులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అయ్యప్ప సన్నిదాన అభివృద్ధికి రూ.51వేలు విరాళం

**మొయినాబాద్, నవంబర్ 22, ప్రభాతవార్త :** యాలాల జైపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డిలు అయ్యప్ప సన్నిధాన అభివృద్ధి కొసం స్వచ్చందగా ముందుకు వచ్చి 51వేలు విరాళంగా అందజేశారు, మొయినాబాద్ మున్సిపాలిటిలోని సురంగల్‌లో అయ్యప్ప భక్తుల సన్నిధానం అభివృద్దిలో బాగస్వాములు గా ముందుకొచ్చారు, సుంగల్‌లో మల్లికార్జున స్వామి ఆలయం ఆవరణంలో య్యప్ప భక్తులు ఏర్పాటుచేసుకున్న సన్నిధానం అభివృద్ది చేయాలని పునుకున్నారు, మాజి ఉప్పసర్పంచ్ జైపాల్ రెడ్డి, వారి సోదరుడు భాస్కర్‌రెడ్డిలు ముందుకు వచ్చి విరాళం అందజేశారు, అయ్యప్ప భక్తులు కాలకృత్యాలు తీర్చుకోవడానికి మరుగు దొడ్లు లేకపోవడంతో భహిర్బామికి వెల్లడంతో కొన్ని ఇబ్బందులు పడుతుండగా మరుగు దొడ్లు నిర్మించుకోవడానికి అందజేశారు, ఈ సందర్బంగా సురంగల్ అయ్యప్ప భక్తులు మాట్లాడుతూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమయం చేసిన ప్రతి ఒక్కరికి ఆ అయ్యప్ప దీవెనలు ఎల్లవేలల ఉంటాయన్నారు, దాతల కుటుంబాలు సుకసంతోషాలతో ఉండాలని దీవించారు, ఈ కార్యాక్రమంలో అవుసు భాస్కరచారి, నిర్దుల మహేందర్ రెడ్డి, ఈగ రవిందర్ రెడ్డి, కర్రోళ్ళ నర్సింగ్ రావు, శంకర్ మల్లేష్, ఎండి మహీబూబ్, జి. మధుకర్ రెడ్డి, గాండ్ల సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.